తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
గురువారం
04 జూలై 2026
పేజీలు : 8

# అభివృద్ధి పనులను గడువులోగా పూర్తి చేయాలి

✹ పి.హెచ్.సీ లో నాణ్యమైన వైద్య సేవలు అందించాలి ✹ భూభారతి, మీ సేవ దరఖాస్తులను పెండింగ్ లేకుండా సకాలంలో పరిష్కరించాలి ✹ జూలై 15 లోపు ఇందిరమ్మ ఇండ్ల పెండింగ్ పనులు పూర్తి చేయాలి ✹ నిరుపయోగంగా ఉన్న ఐకెపి భవనాన్ని రెన్యువేషన్ పనులు పూర్తి చేసి ఉపయోగం లోకి తీసుకురావాలి ✹ ఓదెల మండలంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి/ఓదెల,జూలై 03(జనంసాక్షి) :**
మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం ఓదెల మండలంలో లికొలనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కొమిర గ్రామంలో భూభారతి దరఖాస్తుల వ్యవసాయ భూముల క్షేత్రస్థాయి పరిశీలన, నూతన తహసీల్దార్ కార్యాలయం, నిరుపయోగంగా ఉన్న ఐకేపీ భవనం, ఎంపీడీవో కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, ఇందిరమ్మ గృహాలనులి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, లికొలనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిలి వైద్యులు, సిబ్బంది విధి సమయాలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన అన్ని రకాల మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని సూచించారు. అవసరమైన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన చికిత్స అందించాలని, ఆరోగ్య సేవలపై ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని స్పష్టం చేశారు.అనంతరం కొమిర గ్రామంలో భూభారతి ద్వారా వ్యవసాయ భూములకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలోలి పరిశీలించారు. అర్హులైన రైతుల దరఖాస్తులను నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని, భూ సమస్యల పరిష్కారంలో పారదర్శకత పాటించాలని అధికారులను ఆదేశించారు. ఓదెలలో నూతనంగా నిర్మించిన తహసీల్దార్ కార్యాలయాన్నిలి పరిశీలించిన కలెక్టర్, పెండింగ్‌లో ఉన్న చిన్నచిన్న పనులను వెంటనే పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని సూచించారు. నిరుపయోగంగా ఉన్న ఐకేపీ భవనాన్ని పునరుద్ధరించి, అవసరమైన మరమ్మత్తులు చేపట్టి కోర్టు భవనంగా వినియోగించే విధంగా తయారు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



ఎం.పీ.డీ.వో కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించిన కలెక్టర్ మండలంలో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులను 10 రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇతర అభివృద్ధి పనులన్నింటినీ ఈ నెలాఖరులోగా పూర్తి చేసేలా అధికారులు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు.తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, భూభారతి, మీ సేవ దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని, ఎలాంటి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం లిఓదెల మండల కేంద్రంలోని ఇందిరమ్మ గృహాలను పరిశీలించారులి. లబ్ధిదారులు నూతి సరోజ, నూతి రజిత నిర్మించుకున్న 2 ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. ప్రభుత్వం నుంచి పూర్తిస్థాయిలో బిల్లులు అందడంతో సొంత ఇల్లు నిర్మించుకోవడం ఆనందంగా ఉందని లబ్ధిదారులు కలెక్టర్‌కు తెలిపారు.మండలంలో మంజూరైన ఇందిరమ్మ గృహాల నిర్మాణాన్ని వేగవంతం చేసి, అన్ని ఇళ్లను జులై 15 వరకు పూర్తి చేయించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పూర్తయిన ఇళ్లలో లబ్ధిదారులు గృహప్రవేశాలు నిర్వహించి ఆత్మవిశ్వాసంతో జీవనం సాగించేలా అవసరమైన సహకారం అందించాలని సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఓదెల తాహసిల్దార్ వనజ,ఎంపీడీవో అనిల్ రెడ్డి,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## కాళేశ్వరం జోన్-1 డీఐజీగా అదనపు బాధ్యతలు స్వీకరించిన అంబర్ కిశోర్ ఝూ..

**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝూ కాళేశ్వరం జోన్-1 డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీఐజీ)గా అదనపు బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జారీ చేసిన ఉత్తర్వుల మేరకు కాళేశ్వరం జోన్-1 డీఐజీగా అదనపు బాధ్యతలు అప్పగించగా, శుక్రవారం ఆయన ఆ బాధ్యతలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఏఓ శ్రీనివాస్,జోన్ సూపరింటెండెంట్ సందీప్ కుమార్ డీఐజీ అంబర్ కిశోర్ ఝూను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం, మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా డీఐజీ అంబర్ కిశోర్ ఝూ మాట్లాడుతూ, కాళేశ్వరం జోన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు మరింత మెరుగైన పోలీసు సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేస్తూ,నేరాల నియంత్రణతో పాటు చట్టవ్యతిరేక కార్యకలాపాలను సమర్థవంతంగా అరికట్టేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## ఓటరు జాబితాలో ప్రతి అర్హుడి పేరు నమోదయ్యేలా కాంగ్రెస్ కృషి చేయాలి

**- ఇంచార్జులతో సమిక్షాలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు..**



**గోదావరిఖని, జనంసాక్షి:**
రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో శుక్రవారం రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సర్?బిఎల్ఎ ఇంచార్జులతో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు సమిక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్) కార్యక్రమం పురోగతి, బి ఎల్ ఎలు చేపట్టాల్సిన బాధ్యతలు, ప్రజలకు అందించాల్సిన సహకారంపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం అత్యంత కీలకమైనదని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు ఎంతో విలువైనదని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు, బి ఎల్ ఎలు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ప్రతి బూత్ పరిధిలో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు సర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని, అవసరమైన దరఖాస్తులు నింపడంలో సహకరించాలని తెలిపారు.ఓటరు జాబితాలో పేర్లు లేకపోవడం, తప్పులు ఉండడం, చిరునామా మార్పులు, కొత్త ఓటర్ల నమోదు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎలాంటి అర్హత కలిగిన ఓటరు కూడా జాబితా నుంచి మినహాయించబడకుండా అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎప్పటికప్పుడు అవసరమైన సమాచారం అందించాలని అన్నారు.టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి పోలింగ్ బూత్‌లో సర్ ప్రక్రియను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సందేహాలను నివృత్తి చేస్తూ, ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా ప్రతి దరఖాస్తు సక్రమంగా పూర్తి అయ్యేలా చూడాలని సూచించారు. పార్టీ కార్యకర్తలు సేవాభావంతో పనిచేస్తే ప్రజల్లో మరింత విశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు.
ఈ సమావేశంలో నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, కార్పోరేటర్లు నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల, గ్రామాల సర్-బి ఎల్ ఎ ఇంచార్జులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పామాయిల్ తోటలతో సిరుల పంట



7లో

# అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ విధానం



◆ ఆరు గ్యారంటీలు అమలు చేస్తున్నాం
◆ కౌశిక్ రెడ్డి ఎమ్మెల్సీగా, విప్ గా, ప్రభుత్వం అధికారంలో ఉన్నా చేయలేని పనిని కాంగ్రెస్ ప్రభుత్వంలో మేము చేస్తున్నాం
◆ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్

**హుజురాబాద్, జులై 3 (జనం సాక్షి ) :** సమగ్ర ఓటు సవరణలో ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును కాపాడుకోవాలని, దానికి సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత బిఎల్ఓ, బిఎల్ఏలను సంప్రదించాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కోరారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని 14,17 వార్డులలో సర్ పై ఇంటి ఇంటికి తిరుగుతూ సవరణ ప్రక్రియ గురించి ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీహార్,పచ్చిమ బెంగాల్ లో జరిగినట్టు ఇక్కడ కూడా ఓట్ల తొలగింపు కార్యక్రమం పేరుతో నిజమైన ఓటర్లను తొలగించకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరు ఈ సవరణ ప్రక్రియ కార్యక్రమంలో తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. దీనికి వార్డ్ కో ఆర్డినేటర్లు, బూత్ లెవెల్ ఏజెంట్లు ఓటర్లకి అవగాహన కల్పించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీలు కళ్ళ ముందు కనిపిస్తుంటే,గ్యారంటీల్లో ఒక్కటైన ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశానికి స్వయంగా కౌశిక్ రెడ్డి వెళ్ళి రిబ్బన్ కట్ చేస్తున్నాడని ఇది కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పనితీరు అని,200 యూనిట్ల ఉచిత విద్యుత్,సన్నబియ్యం,ఉచిత బస్,రుణమాఫీ,రైతు భరోసా,రాజీవ్ ఆరోగ్య శ్రీ 10లక్షలకు పెంపు,మహిళా సాధికారతకు భరోసా ఇస్తూ వారికి వడ్డీలేని రుణాలు ఇచ్చామని,అంతే కాకుండా వైద్య విషయంలో ముందుండాలని ఆసుపత్రులలో మౌలిక సదుపాయాల కోసం 30 లక్షలు,డయాలసిస్ సెంటర్ లు మంజూరు చేయించామని,ఇల్లందుకుంట లో నూతన రెవెన్యూ భవనం మంజూరు చేయించామని అన్నారు. 2న్నర ఏండ్లు ఎమ్మెల్సీ,విప్ గా ఉన్న కౌశిక్ రెడ్డి ప్రభుత్వం అధికారంలో ఉన్నా కూడా ఇవి ఎందుకు చేయలేదని అన్నారు. ఇప్పుడిస్తున్న కళ్యాణ లక్ష్మీ,సీఎంఆర్ఎఫ్ చెక్కులు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్నవే అని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని,కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు,సర్ హుజురాబాద్ కో ఆర్డినేటర్,వార్డ్ కో ఆర్డినేటర్లు,సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బి.ఎల్.వో.ల పనితీరు క్షేత్రస్థాయిలో పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత

### భూసర్వే రీ-సర్వే పనులు వేగవంతం చేయాలి

**మల్యాల జూలై 3 (జనంసాక్షి)**

సర్వాపూర్ గ్రామంలో బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్ ఫారాలను పంపిణీ చేస్తున్న విధానాన్ని శుక్రవారం అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత ఆకస్మికంగా తనిఖీ చేసి బీఎల్‌వోలు ఓటర్లకు ఫారాల పంపిణీ,వివరాల నమోదు,అవగాహన కల్పన వంటి విధులను సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అని విషయాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల ప్రకారం పని చేయాలని అన్నారు. ఓటర్ల నుంచి అందిన ఫారాలను నిర్ణీత గడువులోగా స్వీకరించి,వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం గ్రామంలో భూముల రీ-సర్వేకు సంభందించిన అవగాహణ సదస్సు (గ్రామ సభ) నిర్వహించి రైతులకు మరియు గ్రామ ప్రజలకు సర్వే అండ్ బౌండరీ యాక్ట్ 1923 గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భూమి కొలతల ఏ.డి కిషన్ ప్రసాద్, తహసీల్దార్ శ్రీనివాస్,గ్రామ సర్పంచ్ హనుమంతు సంబంధిత సిబ్బంది,బీఎల్‌వోలు మరియు తదితరులు పాల్గొన్నారు.



## కేజీబీవీల్లో ఇంటర్ ప్రథమ సంవత్సర ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం: కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,జూలై 03(జనంసాక్షి) :

పెద్దపల్లి జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో మిగిలి ఉన్న ఖాళీ సీట్లలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ప్రకటనలో తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైన అర్హత గల బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, జిల్లాలో ఖాళీగా ఉన్న సీట్ల వివరాలు. ధర్మారం ఎంపిహెచ్ డబ్ల్యు కోర్సులో 25 సీట్లు,జూలపల్లి బిపిసిలో 12 సీట్లు, ముత్తారం (మంథని) సీఈసీలో 10 సీట్లు, ఓదెల ఎంపీసీలో 14 సీట్లు, బిపీసీలో 14 సీట్లు, పాలకుర్తిలో ఎమ్మెల్ టి 5 సీట్లు, బిపిసి 10 సీట్లు, రామగిరి కంప్యూటర్ సైన్స్ లో 15 సీట్లు, శ్రీరాంపూర్ సీఈసీలో 2 సీట్లు , ఎంపిహెచ్ డబ్ల్యు 2 సీట్లు, సుల్తానాబాద్ సీఈసీలో 6 సీట్లు అందుబాటులో ఉన్నాయని, కేజీబీవీల్లో విద్యార్థినులకు ఉచిత వసతి, భోజనం, పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, నాణ్యమైన విద్య వంటి సదుపాయాల ఉంటాయని, పరిమిత సంఖ్యలో మాత్రమే సీట్లు ఉన్నందున, అర్హులైన విద్యార్థినులు వెంటనే సంబంధిత ప్రధానోపాధ్యాయులను సంప్రదించి ప్రవేశం పొందాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో



పేర్కొన్నారు.

## సిపిఐ నేత దొంతరవేని వెంకన్న మృతి సిపిఐకి,వారి కుటుంబానికి తీరని లోటు

### సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె స్వామి,మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి

### వెంకన్న మృతదేహంపై ఎర్రజెండా కప్పి నివాళ్ళర్పించిన సిపిఐ నాయకులు...



**చిగురుమామిడి జులై 3 (జనంసాక్షి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సిపిఐ మాజీ జిల్లా కౌన్సిల్ సభ్యులు దొంతరవేని వెంకన్న యాదవ్ అకాలమరణం భారత కమ్యూనిస్టు పార్టీకి,వారి కుటుంబానికి తీరని లోటు అని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు,మాజీ జెడ్పిటిసి అందే స్వామి,మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం వెంకన్న మృతి చెందడంతో ఆయన మృతదేహంపై రెడ్ క్లాత్,సిపిఐ జెండాను సిపిఐ నాయకులు కప్పి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా అందె స్వామి,లక్ష్మారెడ్డి మాట్లాడుతూ వెంకన్న సిపిఐ పార్టీలో చేరినప్పటి నుండి నమ్మిన సిద్ధాంతం కోసం,క్రమశిక్షణతో పని చేస్తూ మండలంలో సిపిఐ బలోపేతం కోసం కృషి చేసాడని,గ్రామ శాఖ కార్యదర్శిగా,జిల్లా కౌన్సిల్ సభ్యులుగా పని చేశారని,ప్రజా సమస్యలపై,రైతుల,కార్మికుల సమస్యలపై సిపిఐ నిర్వహించిన అనేక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవాడని,ఏ ఎన్నికలు వచ్చినా ఇందుర్తి, గాగిరెడ్డిపల్లి, ఒగులాపూర్ గ్రామాలలో సిపిఐ అభ్యర్థులను సర్పంచ్ లుగా, ఎంపీటీసీ లుగా గెలిపించడంలో కీలక భూమిక పోషించేవాడని, నిరంతరం పార్టీ బలోపేతం కోసం పనిచేచేసిన మంచి మనసున్న గొప్ప వ్యక్తి వెంకన్న అని అలాంటి నాయకుడు మృతి చెందడం అత్యంత బాధాకరమని వెంకన్న మృతి పట్ల సిపిఐ తీవ్ర సంతాపాన్ని ప్రకటిస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతున్నట్లు స్వామి,లక్ష్మారెడ్డి తెలిపారు. అంత్యక్రియల కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్,గూడెం లక్ష్మీ,సిపిఐ మండల సహాయ కార్యదర్శి బూడిద సదాశివ,జిల్లా కౌన్సిల్ సభ్యులు అందె చిన్నస్వామి,చాడ శ్రీధర్ రెడ్డి,కాంతాల శ్రీనివాస్ రెడ్డి,సీతారాంపూర్ మాజీసర్పంచ్ గోలీ బాపురెడ్డి,శాఖ కార్యదర్శులు మంద ఎల్లయ్య, ఎం.డి ఉస్మాన్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# గంభీరావుపేటలో అధునాతన రైతు మార్కెట్ నిర్మాణం

### కేసిఆర్ రైతు మార్కెట్ పేరిట నిర్మాణానికి హామీ ఇచ్చిన కేటిఆర్

**గంభీరావుపేట జూలై 03(జనం సాక్షి);** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ మరో కీలక హామీ ఇచ్చారు. మండల కేంద్రంలో ప్రజలకు, వ్యాపారులకు ఎంతో ఉపయోగపడేలా ఆధునాతన డైలీ కూరగాయల మార్కెట్ షెడ్‌ను నిర్మించి ఇస్తానని ఆయన ప్రకటించారు. శుక్రవారం హైదరాబాద్‌లో గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులు, స్థానిక నాయకులు కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం సమీపంలో మోడల్ కూరగాయల మార్కెట్ షెడ్ నిర్మించాలని కోరారు. ప్రస్తుతం వ్యాపారులు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. వారి విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన కేటీఆర్, మార్కెట్‌ను 'కేసీఆర్ కూరగాయల మార్కెట్' పేరిట తన స్వంత ఖర్చులతో నిర్మిస్తానని ప్రకటించారు. ఈ మార్కెట్ నిర్మాణంతో కూరగాయల వ్యాపారులకు శాశ్వత



వసతి, వినియోగదారులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. అడగగానే స్పందించి మార్కెట్ నిర్మాణానికి హామీ ఇచ్చిన కేటిఆర్ కి బీఆర్ఎస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, వార్డు సభ్యులు గ్యార దేవరాజు, ఎగదండి స్వామి, రెడ్డి మల్ల రాజనర్సు, పిట్ట శ్రీమతి, అర్జున్, చిలుక ప్రశాంత్, టిఆర్ఎస్ నాయకులు పాపాగారి వెంకటస్వామి గౌడ్, గంధ్యాడపు రాజు, చేరాల నిఖిల్ గౌడ్, ఈరవేణి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు పనులు గడువులోగా పూర్తి చేయాలి

## నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్

**జగిత్యాల బ్యూరో జూలై 3 (జనంసాక్షి)**
కేంద్ర ప్రభుత్వ పథకాల పనులు గడువులోగా పూర్తి చేయాలని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. అధికారులు ఎలాంటి ఒత్తిళు లోను కాకుండా ప్రజల మన్ననలు పొందే విధంగా పనిచేయాలని తెలిపారు. అభివృద్ధి పనులు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు ఎవరికోసం వేచి ఉండే విధంగా వాయిదా వేయరాదని తెలిపారు. జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమృత్ 2.0, స్వచ్ఛ భారత్ ఆరోగ్య మిషన్, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన, పీఎం శ్రీ, పీఎం కుసుం, జాతీయ రహదారులు తదితర కేంద్ర ప్రభుత్వ పథకాల కింద చేపడుతున్న అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. గత దిశా సమావేశంలో పెండింగ్ పనులను జూన్ 2026 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించినప్పటికిని పనులు ఆశించిన స్థాయిలో జరగలేదని అన్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న పనులను మరింతకాలం పొడిగించేందుకు అవకాశం లేదని తెలిపారు. ఏజెన్సీ లతో అధికారులు నిరంతరం సమన్వయం చేసుకుంటూ గడువులోగా పనులను పూర్తి చేయాలని నిర్లక్ష్యంగా వ్యవహరించే ఏజెన్సీలకు వెంటనే నోటీసులను జారీ చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్వచ్ఛభారత్ మిషన్, యుఐడి ఎఫ్, 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన పనులు ఎట్టి పరిస్థితుల్లోనూ నిలిచిపోరాదని కాంట్రాక్టర్లపై అధికారులు సమర్థవంతమైన పర్యవేక్షణ కొనసాగించాలని పనులు పూర్తిగా కాకపోతే అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగంపై ఫిర్యాదులు గ్రామీణ పట్టణ స్థానిక సంస్థల్లో అందుతున్నాయని తెలిపారు. ను పూర్తయిన రాజకీయ కారణాలతో బిల్లులు పెండింగ్లో ఉంచుతున్నారని ఆరోపణలు వస్తున్నాయని పేర్కొంటూ పూర్తయిన పనులకు బిల్లులను వెంటనే చెల్లించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 14 నుంచి 15 సంవత్సరాల వయసు గల బాలికలకు హెచ్పివి టీకాల కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని 10,000 మంది బాలికలకు టీకాలు వేయాలని లక్ష్యం ఉండగా ఇప్పటికీ 3300 మాత్రమే టీకాలు అందించినట్లు తెలిపారు. సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేయాలని అన్నారు. హిందువులైన అన్ని ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణ పనులను వీలైనంత త్వరగా ప్రారంభించాలని సూచించారు. ఆర్మూరు జగిత్యాల నిజామాబాద్ నాలుగు లైన్ల జాతీయ రహదారికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని కాంట్రాక్టర్ ఎంపిక ప్రక్రియ తుది దశలో ఉందన్నారు. మరో రెండు నెలల్లో పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉన్నందున పెండింగ్లో ఉన్న సుమారు 1200 ఎకరాల భూ సేకరణ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారులపై ప్రమాదకర ప్రాంతాల తొలగింపునకు కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసినప్పటికిని పనులు ప్రారంభం కాలేదని కేంద్ర ప్రభుత్వ ఆర్ అండ్ బి శాఖ పనితీరు అసంతృప్తిగా ఉందని పేర్కొన్నారు. జిల్లాలో కేంద్ర విద్యాలయం ఏర్పాటుకు తప్పనిసరిగా 10 ఎకరాల భూమిని కేటాయించాలని సూచించారు. అంతకంటే తక్కువ విస్తీర్ణంలో కె.వి స్కూల్ నిర్వహించడం ఇబ్బందికరంగా ఉంటుందని తెలిపారు. పీఎం కుసుం, పి యం సూర్యగర్ ముక్త్ బిజిలి యువజన పథకాలపై విస్తృత అవగాహన కల్పించి ఎక్కువ మంది లబ్ధిదారులు ఉపయోగించుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ అమృత్ 2.0 పథకం కింద జగిత్యాల లో 38.60 కోట్లు కోరుట్లలో 41.50 కోట్లు మెట్పల్లిలో 19.40 కోట్లు రాయికల్లో 15.20 కోట్లు ధర్మపురిలో 23 కోట్ల వ్యయంతో త్రాగునీటి సరఫరా పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. జిల్లావ్యాప్తంగా తొమ్మిది ఓవర్ హెడ్ సర్వీస్ రిజర్వాయర్లు సుమారు 165 కిలోమీటర్ల పైప్ లైన్ గృహనీటి కనెక్షన్ల పనులు పురోగతిలో ఉన్నాయని ప్రభుత్వం గడువును డిసెంబర్ 2026 వరకు పొడిగించిందని అప్పటిలోగా పూర్తి చేయాలని తెలిపారు. అమృత్ 2.0 కింద పట్టణ స్థానిక సంస్థల్లో 18.80 కోట్ల వ్యయంతో ఆరు చెరువుల పునరుద్ధరణ పనులు చేపట్టినట్లు వాటిని 2027 జూన్ నాటికి పూర్తి చేయనున్నట్లు తెలిపారు. స్వచ్ఛ భారత్ మిషన్ కింద జగిత్యాలలో 20 లక్షలతో ఆస్పిరేషనల్ టాయిలెట్ బ్లాక్, కోరుట్లలో 2.17 కోట్లతో టాయిలెట్ బ్లాక్, యంత్రాలకు కొనుగోలు, మెట్పల్లిలో 3.30 కోట్లతో వివిధ పారిశుధ్య పనులు కొనసాగుతున్నట్లు వివరించారు. యు డి ఎఫ్ పథకం కింద జగిత్యాలకు 6.25 కోట్లు కోరుట్ల కు 18.70 కోట్లు మెట్పల్లికి 18.70 కోట్లు రాయికల్ కు 91.30 లక్షలు ధర్మపురికి 72.40 లక్షల విలువైన అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నట్లు తెలిపారు. ఎన్ హెచ్ ఎం కింద మంజూరైన 13 ఉప



కేంద్రాల్లో 10 పూర్తికాగా 33 నిర్మాణ దశలో ఉండగా మరో 60 పనులు ప్రారంభం కావాల్సింది ఉందన్నారు. జగిత్యాల కరీంనగర్ మధ్య 58 కిలోమీటర్ల నాలుగు లైన్ల జాతీయ రహదారి 563 పనులు 2400 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్నట్లు తెలిపారు. భూ సేకరణ ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతుందన్నారు. అతనపు ఎస్పీ చేతన్ నితిన్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల నియంత్రణకు జిల్లా పోలీస్ శాఖ అత్యంత కఠిన చర్యలు చేపడుతుందని తెలిపారు. డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రత్యేక నిగా, దాడులు, అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని వివరించారు. ఈ సమావేశంలో దిశా కమిటీ సభ్యులు ఏ. బిక్య నాయక్, పాత రమేష్, వడ్డేపల్లి శ్రీనివాస్, ఎర్ర లక్ష్మి, డిఆర్డిఓ రఘువరన్, జిల్లా పరిషత్ సీఈఓ గౌతమ్ రెడ్డి, జిల్లా అధికారులు మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.




## ఎస్సై నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో విస్తృతంగా తనిఖీలు..

**గన్నేరువరం, జులై 03 (జనంసాక్షి):**
నిషేధిత గంజాయి మాదకాద్రవ్యాల అక్రమ రవాణాను నిరోధించడానికి, కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి ఎక్స్ రోడ్డు లో శుక్రవారం విస్తృతంగా పోలీసులు తనిఖీలు నిర్వహించారు. కిరాణాషాపులో, పాన్ షాపులు, అనుమానిత ఇళ్ళలో ఎస్సై నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నార్కో టిక్స్ విభాగంలో ప్రత్యేక శిక్షణ పొందిన పోలీస్ జాగిలం, డాగ్ హాండ్లర్ కానిస్టేబుల్ నితిన్, హెడ్ కానిస్టేబుల్ తిరుపతి, పిసి సాయిప్రేమ్ తనిఖీలు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎస్సై జి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించి ఎవరైనా వ్యక్తుల వద్ద ప్రభుత్వం నిషేధించిన గంజాయి, ఇతర మత్తు పదార్థాలు ఉన్న, వాటిని విక్రయిస్తున్నట్లు సమాచారం ఉన్న, వెంటనే డయల్ 100 కు కాల్ చేసి, పోలీసులకు తెలుపాలని సూచించారు.



# ఒక్క వ్యక్తికి ఒక్క ఓటు మాత్రమే

## సిరిసిల్లలో 98 శాతం ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ

**సిరిసిల్ల టౌన్ జూలై 3 (జనంసాక్షి)**
అర్హులైన వారి ఏ ఒక్కరి ఓటు కూడా పోదని, అనర్హుల ఓట్లు ఒక్కటి కూడా జాబితాలో ఉండదని సిరిసిల్ల రెవెన్యూ డివిజనల్ అధికారి డా. డి శ్రీధర్ బాబు వెల్లడించారు. శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించి ప్రజల్లో ఉత్పన్నమవుతున్న గందరగోల సమస్యలు, అనుమానాలను నివృత్తి చేస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియపై ఆర్డిఓ వివరాలు వెల్లడించారు. డివిజన్ లో 2,46,563 ఓటర్లు ఉండగా ఇప్పటి వరకు 98 శాతం అనగా 2,43,641 గణన ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేశామన్నారు. ఎస్ఐఆర్ నిరంతర ప్రక్రియ అని, 2002 సంవత్సరం ఓటర్ జాబితాను ప్రామాణికంగా తీసుకొని 2026 ప్రక్రియ కొన సాగుతుందన్నారు. దీని వల్ల అక్రమంగా ఇతర దేశాల చొరబాటుదారులు, డబుల్ ఓటర్స్, మృతి చెందిన ఓటర్లు జాబితా నుండి తొలగిపోతారన్నారు. ఈ ప్రక్రియపై అవగాహన లేక నిరక్షరాస్యులు, చదువుకున్న వారు సైతం భయానికి, గందరగోళానికి లోనవుతున్నట్టు తెలిపారు. ఈ ప్రక్రియ వల్ల నిజమైన, అర్హులైన ఓటర్ల జాబితా తయారవుతుందన్నారు. ఓటర్లు డోర్ లాక్, ప్రయాణాలు, తీర్థయాత్రలు, పర్మనెంట్ షిఫ్టింగ్ అయినవారు తదితర కారణాలవల్ల నివాసాలలో లేకున్నప్పటికీ మూడుసార్లు బి,ఎల్, ఓ లు ఇండ్లకు వస్తారన్నారు. ప్రతి రాజకీయ పార్టీ తమ బిఎల్,ఓ లను ఇంటింటికి వెళ్లి న్యూమరేషన్ ఫారాలు పంపిణీ అయ్యేలా చూడాలన్నారు. ఫారాలు పూర్తి చేసిన వారు వీలైనంత త్వరగా వెంట వెంట బి,ఎల్,ఓ లకు ఇచ్చే ప్రయత్నం చేయాలన్నారు. జూలై 24 వ తేదీ అర్ధరాత్రి నుండి వెబ్ సైట్ క్లోజ్ అవుతుందని, తరువాత ఫారాలు వెబ్సైట్ తీసుకోదని తెలిపారు. అలాగే గడువు ముగిసే సమయం దగ్గరికి వస్తున్నప్పటికీ సర్వర్లు బిజీ అవుతాయని అందరూ ఒకేసారి చివరలో ఇవ్వడం వల్ల సమస్యలు



తలెత్తుతాయని ఆర్డీవో వెల్లడించారు. అందుకే ఈనెల 15లోగా పూర్తిచేసిన ఇన్యుమరేషన్ ఫారాలు అందించే ప్రక్రియ పూర్తిచేసే ప్రయత్నం చేస్తున్నామని వెల్లడించారు. రెండు చోట్ల ఓటరుగా ఉంటే ఫారాలు సబ్మిట్ చేసిన చోటే ఓటు ఉంటుందని, మరోచోట ఉన్న ఓటు తొలిగిపోతుందన్నారు. దీనితో రెండు చోట్ల ఓటు ఉండే పరిస్థితి ఉండబోతున్నారు. ఒకవేళ మరో చోట రెండోసారి ఫారాలు సమర్పించిన వాటిని వెబ్సైట్ స్వీకరించదన్నారు. ఇన్యూ మరేషన్ ఫారాలు త్వరగా నింపి త్వరగా సబ్మిట్ చేస్తే సమస్యలు ఉత్పన్నం కావన్నారు. ఓటర్లకు సందేహాలు తొలగిపోవడానికి హెల్ప్ లైన్ నెంబర్ 92902 91666 ఏర్పాటు చేశామన్నారు. జూలై 31 నాటికి ఓటర్ల జాబితా ప్రకటిస్తారన్నారు. ఓటర్ల జాబితా లో ఏదైనా పొరపాట్లు, సవరణలు ఉంటే జూలై 31 నుండి ఆగస్టు 30 వరకు వాటిపై సవరించుకునే అవకాశం (అపీలు) ఉంటుందన్నారు. ఓటరు పేరు నమోదు కాకున్నా సవరించుకోవచ్చని తెలిపారు. ఫైనల్ తుది ఓటర్ల జాబితా అక్టోబర్ 1వ తేదీన ప్రకటిస్తారని తెలిపారు. 1987 జూలై, 1వ తేదీ ముందు జన్మించిన వారు 11 రకాల ధ్రువపత్రాలలో ఏదైనా ఒక పత్రం చూపించి నమోదు చేసుకోవచ్చన్నారు. 1987 జూలై 1వ తేదీ నుండి 2004 డిసెంబర్ 2వ తేదీ మధ్య జన్మించిన వారు తన డాక్యుమెంట్, తల్లి లేదా తండ్రికి సంబంధించిన ఒక ధృవపత్రాలు (ఐడి ప్రూఫ్) సమర్పించి పేర్లు నమోదు చేసుకోవచ్చున్నారు. 2004 డిసెంబర్ 2వ తేదీ తర్వాత అతని ధ్రువ పత్రము అలాగే తల్లిదండ్రులది ఇద్దరి ఐడి ప్రూఫ్ చూపించాలని ఆర్డీవో శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

- పూర్తి చేసిన ఫారాలను వెంటనే సబ్మిట్ చేయాలి
- చివరలో ఒత్తిడి పెరిగి సర్వర్లు పనిచేయవు
- ఎస్ఐఆర్ ప్రక్రియలో ఏ ఒక్కరి అర్హుల ఓటు పోదు, అనర్హుల ఓటు జాబితాలో చేరదు
- జూలై 24 అర్ధరాత్రి నుండి ఫారాలు వెబ్సైట్ స్వీకరించదు
- మీడియా సమావేశంలో సిరిసిల్ల ఆర్డీవో డా. డి శ్రీధర్ బాబు

**8300 సాదా బైనామాల అర్జీలు పెండింగ్**
ప్రస్తుతం తమవద్ద 8300 సాదా బైనామా దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని ఆర్డీవో వెల్లడించారు. అలాగే భూభారతి దరఖాస్తులు కూడా ఈ నెలలోగా పరిష్కారం పూర్తి చేస్తామని వెల్లడించారు. విరాసత్, మ్యూటేషన్, కోర్టు కేసుల వల్ల దరఖాస్తుల పరిశీలనలో జాప్యం జరుగుతున్నదన్నారు. అయితే అర్జీదారులు ఎవరిని సంప్రదించాల్సిన అవసరం లేదని, తమ వద్ద పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలన పూర్తి చేస్తామన్నారు. ఎస్,ఐ,ఆర్ ప్రక్రియ వల్ల కొంత జాప్యం జరుగుతున్నదని ఆర్డీవో శ్రీధర్ బాబు వెల్లడించారు.

# "ప్లాస్టిక్ వద్దు పర్యావరణమే ముద్దు"

## ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలి

### సత్యశోధక్ పాఠశాలలో ప్లాస్టిక్ నియంత్రణపై అవగాహన

### గోడపత్రులు ఆవిష్కరించిన ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య



**సిరికొండ జులై 3( జనంసాక్షి ):**
అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవాన్ని పురస్కరించుకొని సత్యశోధక్ పాఠశాలలో జాతీయ హరిత దళం (ఎన్‌జీసీ) ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నియంత్రణ అవగాహన కార్యక్రమం నిర్వహించడమైనది. పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య మాట్లాడుతూ, "ప్లాస్టిక్ కాలుష్యం నేటి ప్రపంచం ఎదుర్కొంటున్న తీవ్రమైన పర్యావరణ సంక్షోభం. ఒక్కసారి వాడి పడేసే ప్లాస్టిక్ సంచులు నేల, నీరు, గాలిని కలుషితం చేస్తూ జీవవైవిధ్యానికి, మానవ ఆరోగ్యానికి తీవ్ర హాని కలిగిస్తున్నాయి" అని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని ఆయన పిలుపునిచ్చారు. "షాపింగ్‌కు వెళ్లేటప్పుడు గుడ్డ సంచులు, కాగితపు సంచులను తప్పనిసరిగా వాడాలని, పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని,. ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థులే మార్పుకు నాంది పలకాలి" అని సూచించారు.అనంతరం ప్లాస్టిక్ నియంత్రణ, దాని దుష్ప్రభావాలపై రూపొందించిన అవగాహన గోడపత్రులను ప్రిన్సిపాల్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఎన్‌జీసీ ఇన్‌చార్జి ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## విశ్రాంత వైద్యులని సన్మానించిన లయన్స్ క్లబ్ సభ్యులు

**పిట్లం జూలై 03 (జనం సాక్షి)**
పిట్లం మండల కేంద్రంలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవం లో భాగంగా పిట్లం మండల కేంద్రంలోని విశ్రాంత వైద్యులను శాలువా, ఘనంగా సన్మానించి వారి సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు ప్రమోద్ మాట్లాడుతూ... వైద్య సేవలు అందించడంలో వైద్యుల పాత్ర అమోఘమైనది, వైద్యులకు సమాజంలో ఎప్పుడూ ఉన్నత స్థానం ఉంటుందని అన్నారు. వైద్యవృత్తిని వృత్తిగా మాత్రమే కాకుండా సేవా భావంతో రోగుల బాధలను తమ బాధలుగా భావించి రాత్రింబవలు విశ్రాంతి లేకుండా సేవ చేసే మహోన్నత వ్యక్తులు డాక్టర్లే అని అన్నారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ నారాయణ, డిస్ట్రిక్ట్ చైర్మన్ వేణుగోపాల్, కిషన్, కోశాధికారి అఖిల్ సాయి బాలు, సభ్యులు చంద్రశేఖర్, రమణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## వర్షాలు సమృద్ధిగా కురవాలని లోంకా రామస్వామి ఆలయంలో వరద పాశం

**సిరికొండ, జూలై 3 (జనంసాక్షి):**
సిరికొండ మండలంలోని గడ్కోల్ గ్రామంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో లోంకా రామస్వామి ఆలయంలో శుక్రవారం వరద పాశం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, మండలంతో పాటు జిల్లా వ్యాప్తంగా సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని గ్రామస్తులు భగవంతుడిని ప్రార్థించారు. అనంతరం గ్రామ ప్రజలు సంప్రదాయబద్ధంగా వరద పాశం కార్యక్రమంలో పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ సంతోష్ రెడ్డి, కె. సంపత్ రెడ్డి, భూషణ్ రెడ్డి, ప్రశాంత్, రాజమోహన్, నందమయ్యతో పాటు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

**కమ్మర్పల్లి జులై 03(జనంసాక్షి)**
సర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సుంకరి విజయ్ పేర్కొన్నారు.శుక్రవారం రోజున మండల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మండల సంఘం అధ్యక్షుడు సుంకరి విజయ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ ఆర్టికల్ 326 ద్వారా భారతదేశంలో నివసించే 18 సంవత్సరాలు నిండిన పౌరులందరికీ కుల,మత,ప్రాంత, లింగ,జాతి,భాష భేదం లేకుండా కల్పించిన ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలాగా అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు గ్రామాలలోని బిఎల్ఓ లకు సహకరించిచారు.ఈ సమావేశంలోఅంబెద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షుడు కమ్మర్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పాలేపు నర్సయ్య,మాజీ ఎంపీటీసీ మైలారం సుధాకర్,లెక్చరర్ సాయన్న,అంబెద్కర్ యువజన సంఘం కార్యదర్శి కొంటికంటి నరేందర్, క్రియశిలా కార్యవర్గ సభ్యులు బండి ఆంజనేయులు, బద్దం సంజయ్,దొన్పల్ రవి,వినయ్,రామంజి తదితరులు పాల్గొన్నారు.





## జాతీయ స్థాయి ఛాంపియన్లకు ఎంపీ అరవింద్ అభినందనలు..

## అంతర్జాతీయ స్థాయిలోనూ రాణించాలని ఆకాంక్ష

### అబాకస్, వేదిక్ మ్యాథ్స్‌లో ప్రతిభ చాటిన సత్యశోధక్ విద్యార్థులకు అవార్డులు, సర్టిఫికెట్లు, నగదు ప్రోత్సాహం అందజేత

**సిరికొండ, జూలై 3 (జనంసాక్షి):**
గ్రామీణ ప్రాంతంలో చదువుతూ జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబర్చి అంతర్జాతీయ స్థాయికి ఎంపిక కావడం అభినందనీయమని, విజ్ఞానంతో పాటు విలువలను పెంపొందించుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ అన్నారు.గురువారం తన కార్యాలయంలో సిరికొండ మండలంలోని సత్యశోధక్ పాఠశాలకు చెందిన విద్యార్థులు వి. సాద్వి, కె. రుగ్వేద, జి. అద్వైత్ రెడ్డి అబాకస్, వేదిక్ మ్యాథ్స్‌లో జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ఛాంపియన్లుగా నిలిచి అంతర్జాతీయ స్థాయికి ఎంపికైన సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎంపీ ధర్మపురి అరవింద్ తన చేతుల మీదుగా విద్యార్థులకు అవార్డులు, సర్టిఫికెట్లు, నగదు ప్రోత్సాహకాలను అందజేసి అభినందించారు. విద్యార్థులు ఇదే పట్టుదలతో ముందుకు సాగి అంతర్జాతీయ స్థాయిలోనూ భారతదేశానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.
గ్రామీణ ప్రాంత విద్యార్థులు దేశవ్యాప్తంగా తమ ప్రతిభను చాటుకోవడం గర్వకారణమని పేర్కొన్న ఆయన, ఇటువంటి ప్రతిభావంతులను తీర్చిదిద్దుతున్న సత్యశోధక్ పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంపొందిస్తూ, నాణ్యమైన విద్యను అందిస్తున్న విద్యాసంస్థలు సమాజాభివృద్ధికి దోహదపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య, ఉపాధ్యాయుడు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి తీవ్రంగా గాయపడిన ఘటనపై కేసు నమోదు

**రామగిరి జనం సాక్షి జూలై 3:**
రత్నాపూర్ గ్రామానికి చెందిన మెట్టు రవి విద్యుత్ స్తంభంపై బల్బు అమర్చే సమయంలో విద్యుత్ షాక్‌కు గురై తీవ్రంగా గాయపడిన ఘటనపై రామగిరి పోలీసులు కేసు నమోదు చేశారు.పోలీసుల వివరాల ప్రకారం, జూన్ 30న పబ్బా మొగిలి ఇంటి వద్ద విద్యుత్ స్తంభంపై బల్బు అమర్చేందుకు మెట్టు రవి ఎక్కాడు. ఈ సందర్భంగా ఎన్‌పీడీసీఎల్ ఏఎల్ఎమ్ తిప్పరి రమేష్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించగా, గ్రామ పంచాయతీ పంప్ ఆపరేటర్ కందె సంజీవ్ అక్కడే ఉన్నాడు. ఏఎల్ఎమ్ సూచనల మేరకు బల్బు అమర్చే ప్రయత్నంలో ఉండగా అకస్మాత్తుగా విద్యుత్ ప్రవాహానికి గురైన రవి స్తంభంపై నుంచి కిందపడిపోయి తీవ్రంగా గాయపడ్డాడు.గాయపడిన రవిని తొలుత సింగరేణి ఆసుపత్రికి తరలించగా, అనంతరం మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌లోని శ్రీమయూఖ న్యూరో ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ ఘటనపై బాధితుడి కుమారుడు మెట్టు శ్రీశాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రామగిరి పోలీసులు ఎఫ్ఐఆర్ నం.104/2026 గా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని ఫిర్యాదులో పేర్కొనగా, ఘటనకు సంబంధించిన అన్ని కోణాల్లో పోలీసులు విచారణ చేపడుతున్నారు.

# సిరికొండలో 'ఛార్జింగ్ పొయ్యిల' హవా..

## గ్యాస్ ధరలకు ప్రత్యామ్నాయంగా మార్కెట్లోకి సరికొత్త స్టవ్‌లు!

**సిరికొండ, జూలై 3 (జనంసాక్షి):**
రోజురోజుకు పెరుగుతున్న గ్యాస్ ధరలు, ఇంధన వ్యయాన్ని తగ్గించుకునేందుకు వినియోగదారులు ప్రత్యామ్నాయ మార్గాలపై తీవ్ర ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో మార్కెట్లోకి వచ్చిన సరికొత్త ఛార్జింగ్ పొయ్యిలు ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. చూడటానికి ఇవి మనం ఇళ్లలో వాడే సాధారణ గ్యాస్ స్టవ్‌ల మాదిరిగానే ఆధునికంగా కనిపిస్తాయి. అయితే, వీటికి ఎటువంటి గ్యాస్ సిలిండర్ కనెక్షన్ అవసరం లేకుండా, కేవలం చిన్నపాటి కట్టె పుల్లలు లేదా బొగ్గులను ఇంధనంగా ఉపయోగించి వంట చేసుకోవడం వీటి ప్రత్యేకత. చాలా తక్కువ ఇంధనంతో, తక్కువ ఖర్చులోనే వంట పూర్తవుతుండటంతో వినియోగదారులకు ఇది ఎంతో ఆర్థిక ఊరటనిస్తోంది.?ఈ పొయ్యిలకు ఉండే బ్యాటరీ సామర్థ్యాన్ని బట్టి ఒక్కసారి ఛార్జ్ చేస్తే చాలు.. నిరంతరాయంగా 8 గంటల నుంచి 12 గంటల వరకు వాడుకునే వెసులుబాటు ఉంది. కరెంట్ లేని సమయంలో కూడా ఇవి ఎంతో అద్భుతంగా పనికొస్తాయి. ప్రస్తుతం మార్కెట్లో వీటి క్వాలిటీ, బ్యాటరీ కెపాసిటీని బట్టి రూ. 1,800 నుంచి రూ. 2,300 వరకు ధరలు అందుబాటులో ఉన్నాయని విక్రేతలు చెప్తున్నారు. తేలికగా ఉండి, ఎక్కడికైనా సులభంగా తీసుకెళ్లే సౌకర్యం ఉండటంతో ఈ పొయ్యిలకు మార్కెట్లో మంచి ఆదరణ లభిస్తోంది. ముఖ్యంగా నిత్యం గ్యాస్ సిలిండర్ల ఖర్చులతో సతమతమయ్యే చిన్న హోటళ్లు, రోడ్డు పక్కన ఉండే టీ స్టాళ్లు, టిఫిన్ సెంటర్ల నిర్వాహకులు వీటిని కొనుగోలు చేసేందుకు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల భారం తప్పుతుండటంతో చిన్న వ్యాపారులకు ఇవి ఎంతగానో కలిసి వస్తున్నాయి. ఫలితంగా స్థానిక మార్కెట్లో ఈ ఛార్జింగ్ పొయ్యిల అమ్మకాలు రోజురోజుకూ పుంజుకుంటున్నాయి.



# అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్‌-2026లో సవరణలు అవసరం

## బార్ కౌన్సిల్ సభ్యుడు రఘునాథ్

**కరీంనగర్ లీగల్, జూలై 3 ( జనం సాక్షి)**
అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్?2026లో న్యాయవాదుల సంక్షేమం, భద్రతకు సంబంధించిన అంశాలను మరింత బలోపేతం చేసేలా ప్రభుత్వం సవరణలు చేయాలని బార్ కౌన్సిల్ సభ్యుడు రఘునాథ్ అన్నారు. కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్, ఇంచార్జి జనరల్ సెక్రటరీ సుంకె దేవకిషన్ ఆధ్వర్యంలో శుక్రవారం కరీంనగర్ కోర్టు ప్రాంగణంలోని డిజిటల్ లైబ్రరీలో అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్?2026పై అవగాహన సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రఘునాథ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, న్యాయవాదుల రక్షణ కోసం ప్రభుత్వం చట్టాన్ని తీసుకురావడం స్వాగతించదగ్గ పరిణామమే అయినప్పటికీ, ప్రస్తుత రూపంలో చట్టం అసంపూర్తిగా ఉందని అభిప్రాయపడ్డారు. న్యాయవాదుల సంక్షేమానికి సంబంధించిన కీలక అంశాలు ఇందులో ప్రతిబింబించలేదని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం, డాక్టర్స్ ప్రొటెక్షన్ యాక్ట్ వంటి చట్టాలతో పోల్చితే అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ బలహీనంగా ఉందన్నారు. ఒకవైపు న్యాయవాదులకు రక్షణ కల్పిస్తామని పేర్కొంటూనే, మరోవైపు వారిపై చర్యలు తీసుకునేలా కొన్ని సెక్షన్లు చేర్చడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు.
న్యాయవాదులు సామాజిక న్యాయానికి కట్టుబడి పనిచేసే సోషల్ ఇంజనీర్లని, కక్షిదారులకు



న్యాయం అందించే క్రమంలో వారికి పూర్తి స్వేచ్ఛ, భద్రత ఉండాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత న్యాయవాదులపై దాడులు, వేధింపులు, తప్పుడు కేసులు పెరిగిన నేపథ్యంలోనే ప్రత్యేక రక్షణ చట్టం కోసం పోరాటం చేయాల్సి వచ్చిందని గుర్తు చేశారు. ప్రభుత్వం అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను తీసుకువచ్చినప్పటికీ, ఇప్పటి వరకు అమలు నిబంధనలు (రూల్స్) రూపొందించకపోవడం ఆందోళన కలిగించే విషయమని అన్నారు. న్యాయవాదుల సంక్షేమానికి సంబంధించిన అంశాలు చట్టంలో లేకపోవడంతో హెల్త్ కార్డుల వంటి ప్రాథమిక సౌకర్యాల కోసం కూడా అడగాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయ నిపుణులు, సీనియర్ న్యాయవాదులతో విస్తృతంగా చర్చించి, న్యాయవాదుల హక్కులు, భద్రత, సంక్షేమానికి ప్రాధాన్యం కల్పించేలా అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్‌లో తగిన సవరణలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.
కార్యక్రమంలో కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్, ఇంచార్జి జనరల్ సెక్రటరీ సుంకె దేవకిషన్, బార్ అసోసియేషన్ ప్రతినిధులు బండ శివకుమార్, బొడ్ల గీతారాణి, ముప్పిడి మదన్ బాబు, బెజ్జంకి శ్రీకాంత్, సంధ్యారాణి, మాజీ అధ్యక్షుడు లింగంపల్లి నాగరాజు, సీనియర్ న్యాయవాదులు లచ్చిరెడ్డి, కుసుంబ కృష్ణారావు, నగునూరి పరమేశ్వర్‌తో పాటు పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ బెజ్జంకి శ్రీకాంత్ ఓటాఫ్ థ్యాంక్స్ తెలిపారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించిన డీఎం అండ్ హెచ్‌వో పవిత్ర..

**గోదావరిఖని, జనంసాక్షి :**
పెద్దపల్లి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి (డీ ఏం అండ్ హెచ్‌ఓ ) డాక్టర్ వై. పవిత్ర శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బసంత్‌నగర్‌ను ఆకస్మికంగా సందర్శించి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డా. ఎం. శారళి మరియు సిబ్బందితో సమావేశమై పలు కీలక సూచనలు చేశారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధులు, అలర్జీ, అంటు వ్యాధులు మలేరియా ఫైలేరియా డెంగ్యూ చిక్కును గునియా, రక్త విరోచనాలు నీళ్ల విరోచనాలు, హెపటైటిస్ టైపాడ్ సంబంధిత కేసులపై ప్రత్యేక అప్రమత్తతతో పనిచేయాలని ఆశా కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటి సర్వే ద్వారా జ్వర గ్రస్తులను గుర్తించి రక్త పరీక్షలు సేకరించి వెంటనే ల్యాబ్లో పరీక్షలు నిర్వహించి తగిన చికిత్సలు అందించాలని తెలిపినారు. వర్షాకాలంలో సంభవించే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించి వారు వ్యాధులకు గురి కాకుండా తెలపాలని కోరినారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సహాయంతో ఎలాంటి అనారోగ్య సమస్యలు అయినా వెంటనే తగిన చికిత్సలు తీసుకోవాలని ప్రజలను కోరినారు. ఆసుపత్రిలో నిర్వహిస్తున్న అన్ని రికార్డులు, రిజిస్టర్లు, నివేదికలను ఎప్పటికప్పుడు పూర్తి వివరాలతో నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా మాతా–శిశు ఆరోగ్య (పి ఎం సి హెచ్) సేవలను మరింత మెరుగుపరిచి గర్భిణులు, చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు అందించాలని తెలిపినారు. నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆరోగ్య సేవల నాణ్యతను పెంపొందించేందుకు ప్రతి సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ ఆకస్మిక తనిఖీలో వైద్యాధికారి డా. ఎం. శారళి, ఆరోగ్య సిబ్బంది, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఓటరుకు న్యాయం జరగాలి

**○సర్ ప్రక్రియలో అప్రమత్తంగా వ్యవహరించాలి**

**○మంథని లో సర్ పై అవగాహన కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు**

**మంథని, జూలై 3, (జనంసాక్షి ):**
ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ సర్ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా కాంగ్రెస్ పార్టీ, బిఎల్ ఏ లు, సూపర్వైజర్లు బాధ్యతాయుతంగా పనిచేయాలని టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు అన్నారు. పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో శుక్రవారం ముత్తారం మండలం, మంథని మండలం, మంథని పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ బి ఎల్ ఏ, సూపర్వైజర్లకు నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మార్గనిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా శ్రీను బాబు మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా ప్రజాస్వామ్యానికి పునాది అని, అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను పరిశీలించాలని సూచించారు. అవసరమైన ఫారాలు సక్రమంగా నింపించి, ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. సర్ ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పించడం కూడా బిఎల్ఏ లు, సూపర్వైజర్ల బాధ్యతేనని పేర్కొన్న ఆయన, పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేస్తే ప్రత్యేక సవరణ కార్యక్రమం విజయవంతమవుతుందని అన్నారు. అనంతరం సూపర్వైజర్ల సందేహాలను నివృత్తి చేసి, ప్రక్రియ నిర్వహణకు సంబంధించిన పలు సూచనలు చేశారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఎల్ఏ లు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# మంథని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏఐ, డిజిటల్ లెర్నింగ్ కార్యక్రమం ప్రారంభం

**మంథని, (జనంసాక్షి ) :**
ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో "అన్న?అక్క మెంటార్‌షిప్" ఆధ్వర్యంలో ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) , డిజిటల్ లెర్నింగ్ కార్యక్రమాన్ని శుక్రవారం మంథని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు)లో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మంథని ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ చాట్ల పరిషయ్య మాట్లాడుతూ, భవిష్యత్తు పూర్తిగా ఏఐ ఆధారిత సాంకేతికత వైపు సాగుతోందని, ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. కళాశాల నోడల్ ఫ్యాకల్టీ సభ్యుడు కర్నాటి కృష్ణ మాట్లాడుతూ.. "అన్న?అక్క మెంటార్‌షిప్" కార్యక్రమం ద్వారా శిక్షణ పొందిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులను ఇంటర్న్‌లుగా ప్రభుత్వ పాఠశాలలకు కేటాయించి, 15 రోజుల పాటు రోజుకు రెండు గంటల చొప్పున మొత్తం 30 గంటల శిక్షణ అందిస్తారని తెలిపారు. ఈ శిక్షణలో ఏఐ, డిజిటల్ లెర్నింగ్, కోడింగ్, పైతాన్, మిషన్ లెర్నింగ్ వంటి అంశాలను బోధించి విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలను పెంపొందిస్తామని వివరించారు.
ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ సతీష్, పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు కొమురయ్య, ఉపాధ్యాయులు, ఇంటర్న్ విద్యార్థులు శరత్, భవాని సాత్విక్, సాయి, హరీష్తో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



# సింగరేణి దీక్షలో మహిళ అధికారులు..

**గోదావరిఖని, జనంసాక్షి :**



సింగరేణి ఆర్జీ.వన్ జిఎం కార్యాలయ ఆవరణలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలో మహిళా అధికారిణులు పాల్గొన్నారు. తమకు రావలసిన పిఅర్ పి, పే అప్ గ్రేడేషన్ సమస్యల పరిష్కారం కోసం నిరాహార దీక్ష చేపట్టామని వారు తెలిపారు. దీక్ష శుక్రవారం నాటికి 5వ రోజుకు చేరుకుంది. ఈ న్యాయమైన పోరాటానికి మహిళలందరూ సంఘీభావం తెలిపారు. తమ విలువైన మద్దతును అందించాలని మనస్ఫూర్తిగా కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అందరు మేనేజర్ ముగరం బాంధవి, డాక్టర్ పద్మ, డాక్టర్ స్రవంతి, సీనియర్ ఏవో సౌమ్య, ఏవో రజని, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

**మల్యాల జూలై 3 (జనం సాక్షి)**
రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి రూ.6 వేల చొప్పున పెట్టుబడి సాయం కేవలం 9 రోజుల్లోనే రూ.9,000 కోట్ల పంపిణీకి శ్రీకారం చుట్టిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బ్లాక్ చౌరస్తా వద్ద ఉన్న సోనియా గాంధీ విగ్రహం సమీపంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతు భరోసా పథకం రైతులకు అండగా నిలుస్తోందని తెలిపారు. కాంగ్రెస్ మండల నాయకులు, సర్పంచులు ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.





## 12వ సారి రక్తదానం

**జనం సాక్షి రాయికల్ :**
జగిత్యాల మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ఓ పేషెంట్ కు శాస్త్ర చికిత్స నిమిత్తం రక్తం అవసరం కావడం వారి కుటుంబ సభ్యులు రాయికల్ పట్టణానికి చెందిన సామాజిక సేవకులు కడకుంట్ల జగదీశ్వర్ సంప్రదించగా ఆయన కరీంనగర్ వెళ్లి అపోలో ఆసుపత్రి లో పేషెంట్ కు రక్తదానం చేశారు అవసరం అయినప్పుడు రక్తదానం చేస్తు పేషెంట్ ల ప్రాణాలు కాపాడుతున్న జగదీశ్వర్ ను ఆయన ను పలువురు ప్రజా సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు అభినందించారు.

## అన్నపూర్ణ పౌండేషన్ వృద్ధులకు చికిత్స




**ముస్తాబాద్ జూలై 03( జనం సాక్షి )**
చిన్న చిన్నప్పటినుండి అల్లారుముద్దుగా ముద్దుగా పెంచి పెద్ద చేసిన తల్లితండ్రులను మర్చిపోయిన కొడుకులు, బిడ్డలు తల్లిదండ్రులు సంపాదించిన ఆస్తి కొరకు తల్లిదండ్రులను దూరం పెట్టి పెద్ద పెద్ద పట్టణాలలో నివసిస్తూ కన్న తల్లిదండ్రులను మరిచిపోయి నా సందర్భంలో గూడెం అన్నపూర్ణ ఫౌండేషన్ నిర్వాహకులు కుర సావిత్రి, విజయలక్ష్మి, పద్మ లత , సరూప, విజయ వీరు కలిసి సిద్దిపేట ప్రైవేట్ హాస్పిటల్ లో వృద్ధులకు చికిత్స చేయించి తన సొంత డబ్బులు ఖర్చు పెట్టి ట్రీట్మెంట్ చేయించి మందులు తీసుకోవడం జరిగింది. 40 మంది వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, స్త్రీ, పురుషులు, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూ వారి బాగోలు దగ్గరుండి చూసుకుంటున్నా రు.



## ఆంజనేయ స్వామిని దర్శించుకున్న టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్

**మల్యాల జూలై 3 (జనం సాక్షి)**
తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కొండగట్టు ఆంజనేయ స్వామిని శుక్రవారం టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అధికారులు అర్చకులు ఆయనకు పూర్ణకుంభ స్వాగతం పలికారు.అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు.ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శాలువాతో మహేష్ కుమార్ గౌడ్‌ను సత్కరించారు.

**మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ**
ఆంజనేయ స్వామిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని,తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్లుగా పేద ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తోందని,కొండగట్టు ఆలయ మాస్టర్ ప్లాన్ విషయాన్ని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తున్నారని,త్వరలోనే మాస్టర్ ప్లాన్ అమలులోకి వచ్చి ఆలయ అభివృద్ధి వేగవంతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్,నరేందర్ రెడ్డి ఆలయ ఈఓ ఎస్.అంజనారెడ్డి, సుపేరెండేంట్ సునీల్ టెంపుల్ ఇన్స్పెక్టర్ చెక్కిళ్ళ అశోక్ లు మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆంజనేయ ఆలయ నిర్మాణానికి భూమి పూజ

**గంభీరావుపేట, జూలై 03(జనంసాక్షి)**
గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఆలయ పునర్నిర్మాణ లో భాగంగా భక్తుల సౌకర్యార్థమై ఆలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ఈ సందర్భంగా తెలిపారు. ఆలయ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించవలసిందిగా కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండ సుకన్య, ఉప సర్పంచ్ శివంది దేవేందర్, వార్డు సభ్యులు కృష్ణ కాంత్ యాదవ్, బండ రమేష్ వీరబోయిన రమేష్, , ఆలయ కమిటీ గౌరీ గారి నాగరాజ్ గౌడ్, సభ్యులు ప్రసాద్ ప్రసాద్ రావు, బండ రవి, శివరాత్రి నర్సింలు లతోపాటు పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



**బీజేపీ ఫ్లోర్ లీడర్‌గా ఎన్నికైన మొటూరి శ్రీకాంత్‌కు సన్మానం చేసిన మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్**

**కామారెడ్డి ప్రతినిధి జులై3 (జనం సాక్షి)**
జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తరఫున మున్సిపల్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్‌గా ఎన్నికైన శ్రీ మొటూరి శ్రీకాంత్ గారిని మున్సిపల్ ఛైర్‌పర్సన్ శ్రీమతి ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ గారు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఛైర్పర్సన్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారంలో, మున్సిపల్ అభివృద్ధి కార్యక్రమాల్లో ఫ్లోర్ లీడర్‌గా శ్రీకాంత్ గారు సమర్థవంతంగా పనిచేసి ప్రజల విశ్వాసాన్ని మరింతగా చూరగొంటారని ఆకాంక్షించారు. ప్రజా సేవే లక్ష్యంగా అందరూ కలిసి పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్పర్సన్ కాసార్ల గోదావరి స్వామి, కౌన్సిలర్స్ నిట్టు గంగాధర్ ,హఫీజ్ ,లక్ష్మణ్ ,కమిషనర్ పర్వతాలు, ఆఇ హన్మంతా రావు ,ఓఇ వేణు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**భిక్కనూరులో మాతమ్మ విగ్రహ పునప్రతిష్ఠ మహోత్సవము**

**భిక్కనూరు జులై 03 (జనంసాక్షి)**
భిక్కనూరు మండల కేంద్రంలో గిద&ధ హరిజనవాడలో మహాదేవి (మాతమ్మ) విగ్రహ పునప్రతిష్ఠ మహోత్సవము 25వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు మహమ్మద్ ఇలియాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,గ్రామ దేవతల ఆరాధన మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు.ఇలాంటి ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలు గ్రామాల్లో ఐకమత్యాన్ని, సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, సర్పంచ్ బల్యాల రేఖ సుదర్శన్, ఐరెని సందీప్,రాజబాబు గౌడ్, తాటి పాముల లింబాద్రి, దయాకర్ రెడ్డి,వెంకటేష్,తుడుం ప్రదీప్,జీవన్,శంకర్,లింగారెడ్డి, మహిపాల్ రెడ్డి,డప్పు రవి, లక్కపతిని గంగాధర్, భరత్ టింకు, డేవిడ్, విలియం, సోహెల్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎలగందులలో 65 ట్రిప్పుల అక్రమ ఇసుక స్వాధీనం

**కొత్తపల్లి, జూలై 3 (జనంసాక్షి):**
కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణా, నిల్వలపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు చేపట్టిన మెరుపు దాడుల్లో 65 ట్రాక్టర్ ట్రిప్పుల అక్రమ ఇసుకను స్వాధీనం చేసుకున్నారు. సీపీ గౌష్ ఆలం ఆదేశాల మేరకు శుక్రవారం కొత్తపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎలగందుల గ్రామంలో నిర్వహించిన తనిఖీల్లో రెండు అక్రమ ఇసుక డంపులను గుర్తించారు. వన్నారం గ్రామానికి చెందిన సూతూరి శ్రీనివాస్‌కు సంబంధించిన 40 ట్రిప్పులు, ఎలగందులకు చెందిన సింది రామ్‌సుందర్‌కు చెందిన 25 ట్రిప్పుల ఇసుకను స్వాధీనం చేసుకుని, తదుపరి చర్యల కోసం కొత్తపల్లి, రామడుగు పోలీసులకు అప్పగించారు. అక్రమంగా ఇసుక తవ్వకం, నిల్వ, రవాణా వంటి కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని సీపీ గౌష్ ఆలం హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై మైనింగ్ చట్టాలు, ఇతర సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



## రాష్ట్ర సంక్షేమ పథకాలను సీఎస్‌సీ డిజిటల్ సేవ కేంద్రాల ద్వారా అందుబాటులోకి తేవాలి

### ఎంపీ ధర్మపురి అరవింద్‌కు వినతి

**జగిత్యాల, జూలై 3 జనంసాక్షి :**
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజా సేవలను కామన్ సర్వీస్ సెంటర్ (సీఎస్‌సీ) డిజిటల్ సేవా కేంద్రాల ద్వారా డిజిటలైజేషన్ చేసి గ్రామీణ ప్రజలకు చేరువ చేయాలని తెలంగాణ సీఎస్‌సీ వీఎల్‌ఈ డిజిటల్ సేవా సొసైటీ (టీసీవీడీఎస్‌ఎస్) ప్రతినిధులు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ కు వినతిపత్రం సమర్పించారు.జగిత్యాల జిల్లాలో నిర్వహించిన 'దిశ' కార్యక్రమానికి హాజరైన ఎంపీ అరవింద్‌ను శుక్రవారం కలిసి సొసైటీ ప్రతినిధులు తమ సమస్యలు, సూచనలను వివరించారు. ఈ సందర్భంగా టీసీవీడీఎస్‌ఎస్ ప్రతినిధులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 13 వేలకుపైగా సీఎస్‌సీ డిజిటల్ సేవా కేంద్రాలు గ్రామీణ స్థాయిలో ప్రజలకు వివిధ ప్రభుత్వ సేవలను అందిస్తున్నాయని తెలిపారు. గత 11 సంవత్సరాలుగా సీఎస్‌సీ కేంద్రాల ద్వారా జాతీయ డిజిటల్ అక్షరాస్యత మిషన్, ప్రధానమంత్రి గ్రామీణ డిజిటల్ సాక్షరత అభియాన్ కింద ఉచిత కంప్యూటర్ శిక్షణ, జాతీయ ఫైబర్ నెట్‌వర్క్ అభివృద్ధి కార్యక్రమాలు, ఆర్థిక సర్వేలు, ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్?రాజీవ్ ఆరోగ్యశ్రీ, జాతీయ ఉపకార వేతన పథకం, ఆధార్ నవీకరణ సేవలు, ప్రధానమంత్రి విశ్వకర్మ, ఈ?శ్రమ్, ప్రధానమంత్రి శ్రమయోగి మాన్‌ధన్, కిసాన్ మాన్‌ధన్, డిజిపే సేవలు, పంటల



బీమా పథకం, పోషణ ట్రాకర్, ప్రధానమంత్రి కిసాన్, టెలి లా, పశు వైద్య, ఆరోగ్య సేవలు, జాతీయ పెన్షన్ వ్యవస్థతో పాటు కేంద్ర ప్రభుత్వానికి చెందిన అనేక ప్రజా సంక్షేమ సేవలను అందిస్తున్నామని వివరించారు.అయితే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజా సేవలు ఇప్పటికీ సీఎస్‌సీ డిజిటల్ సేవా కేంద్రాల్లో అందుబాటులో లేవని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాల దరఖాస్తు ప్రక్రియను సీఎస్‌సీ వ్యవస్థలో అనుసంధానం చేస్తే గ్రామీణ ప్రాంత ప్రజలకు మరింత సులభంగా సేవలు అందుతాయని, ప్రభుత్వ పథకాలపై విస్తృత అవగాహన కల్పించేందుకు అవకాశం ఉంటుందని ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. కేంద్ర ప్రభుత్వ సేవలను సమర్థవంతంగా నిర్వహిస్తున్న తరహాలోనే రాష్ట్ర ప్రభుత్వ శాఖలకు సంబంధించిన ప్రజా ప్రయోజన సేవలను కూడా సీఎస్‌సీ కేంద్రాల ద్వారా అందించే అవకాశం కల్పించాలని టీసీవీడీఎస్‌ఎస్ ప్రతినిధులు కోరారు. ఈ అంశాన్ని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు చేపట్టాలని ఎంపీ అరవింద్‌ను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీఎస్‌సీ వీఎల్‌ఈ నిర్వహకులు గణేష్, రఘుపతి రెడ్డి, మనోహర్, సురేష్, స్వామి, మల్లేష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# పామాయిల్ తోటలతో సిరుల పంట

**కామారెడ్డి ప్రతినిధి జులై 3( జనంసాక్షి)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం తాడ్వాయి మండలం దేమికలాన్ గ్రామంలోని రైతు కాటిపల్లి రామ్మోహన్ రెడ్డి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన 8 ఎకరాల్లో చేపట్టిన ఆయిల్ పామ్ మొక్కల నాటకాన్ని పరిశీలించి, రైతులతో మాట్లాడారు.జిల్లాలో 2022?23 సంవత్సరంలో ఆయిల్ పామ్ సాగు ప్రారంభమైందని, ప్రస్తుతం 885 మంది రైతులు 2,533 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి జిల్లాకు 1,300 ఎకరాల లక్ష్యం నిర్దేశించగా, ఇప్పటికే 1,000 ఎకరాలకు రైతులను గుర్తించినట్లు వెల్లడించారు. ఇప్పటివరకు జిల్లాలో 48 మంది రైతులకు చెందిన 180 ఎకరాల్లో కోత పూర్తై 76 మెట్రిక్ టన్నుల తాజా పండ్ల గుత్తులు (ఈతీవబష్ట ఈతీబీతిబి ఃబీనిఇఞ్ట్రవబ) ఉత్పత్తి కాగా, రైతులు మొత్తం రూ.18,07,508 ఆదాయం పొందినట్లు తెలిపారు.శుక్రవారం నిర్వహించిన ఆయిల్ పామ్ మెగా




ప్లాంటేషన్ డ్రైవ్లో జిల్లా వ్యాప్తంగా 19 మంది రైతులు 53.83 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలను నాటుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు రాయితీలు అందిస్తోందన్నారు. ప్రతి ఎకరానికి సుమారు 50 మొక్కలు అవసరమవుతాయని, రైతులు ఒక్కో మొక్కకు కేవలం రూ.20 మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. అదనంగా నాలుగు సంవత్సరాల పాటు ప్రతి ఎకరానికి ఏటా రూ.4,200 చొప్పున సబ్సిడీ అందిస్తున్నట్లు చెప్పారు.డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థ ఏర్పాటుకు హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ సంస్థ రైతులకు ప్రతి ఎకరానికి రూ.5,000 ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు.
ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకొని మరింత మంది రైతులు ఆయిల్ పామ్ సాగును చేపట్టి అధిక ఆదాయం పొందాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జ్యోతి, ఉద్యానవన శాఖ అధికారులు, హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ (ఊజఒ) ప్రతినిధులు, సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ కు గ్రామస్తులు సహకరించాలి

పిట్లం జూలై 03(జనం సాక్షి)
పిట్లం మండల పరిధిలోని చిన్న కొడపగల్ గ్రామంలో కేంద్రం ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు చేపట్టిన ఎస్ఆర్ఐ ప్రత్యేక ఓటరు నమోదు ప్రక్రియ నెల రోజులపాటు కొనసాగుతుంది. అని అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ రెడ్డి కిరణ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ రెడ్డి కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ కార్యక్రమానికి గ్రామస్తులు పూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఓటరు జాబితాను సమగ్రంగా సవరించే ప్రక్రియ చేపట్టారని, మరణించిన వారి పేర్లను జాబితా నుంచి తొలగించి, 18 సంవత్సరాలు నిండిన కొత్త ఓటర్లకు నమోదు చేసే అవకాశం కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకొని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సాయినాథ్, జిపిఓ, బిఎల్ఓ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.






# జెడ్పీహెచ్ఎస్- ప్రభుత్వ విద్యకు చిరునామా, విద్యార్థుల విజయాలకు నాంది!

**సిరికొండ, జూన్ 3 (జనంసాక్షి ):**
నాణ్యమైన విద్యను అందిస్తూ ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింత బలోపేతం చేస్తున్న కొండాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జిఖఊూ) విద్యా, క్రీడా, సాంస్కృతిక రంగాల్లో విశేష విజయాలను నమోదు చేస్తోంది.2024?25, 2025?26 విద్యా సంవత్సరాల్లో పదో తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించడం ఈ పాఠశాల ప్రత్యేకతగా నిలిచింది. ఇప్పటివరకు 11 మంది విద్యార్థులు ఎమెల్లో ప్రవేశాలు సాధించి పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారు. జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లోనూ విద్యార్థులు ప్రతిభ కనబరిచి పలు పతకాలు సాధిస్తున్నారు.డిజిటల్ క్లాస్‌రూములు, కంప్యూటర్ విద్య, గ్రంథాలయం, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధనతో విద్యార్థులకు ఆధునిక విద్య అందుతోంది. విద్యతో పాటు కరాటే, క్రీడలు, యోగా, సాంస్కృతిక కార్యక్రమాలు, సైన్స్ ప్రదర్శనలు వంటి సహపాఠ్య కార్యక్రమాలకు కూడా ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారు.పరిశుభ్రమైన వాతావరణం, రుచికరమైన మధ్యాహ్న భోజనం, రాగిజావ, గుడ్డు పంపిణీ వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయి."గురుత్వం – క్రమశిక్షణ – విజయం" అనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న కొండాపూర్ జిఖఊూ, "మన గ్రామం ? మన పాఠశాల ? మన భవిష్యత్తు" అనే సందేశంతో ప్రభుత్వ పాఠశాలల్లోనూ అత్యుత్తమ విద్య అందించవచ్చని మరోసారి నిరూపిస్తోంది.

# సీఎంఆర్ డెలివరీలు, సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ విస్తరణపై జిల్లా కలెక్టర్ సమీక్ష

కామారెడ్డి ప్రతినిధి జులై3( జనం సాక్షి)
జిల్లాలో కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) డెలివరీలను వేగవంతం చేయడంతో పాటు సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సీజీడీ) ప్రాజెక్టు విస్తరణ పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన రెండు వేర్వేరు సమీక్షా సమావేశాల్లో ఆయన అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.ముందుగా సీఎంఆర్ డెలివరీలపై నిర్వహించిన సమీక్షలో రబీ 2024?25, ఖరీఫ్ 2025?26, రబీ 2025?26 సీజన్లకు సంబంధించి 3,48,991 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ డెలివరీలు పెండింగ్‌లో ఉండటంపై కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. జూలై నెలలో కనీసం 20 రైల్వే రేకుల ద్వారా బియ్యం తరలింపు జరిగేలా ఎఫ్‌సీఐ అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అడ్లూర్ ఎల్లారెడ్డి ఐజీ–2, ఉప్పల్‌వాయి గోదాముల్లో నిల్వ ఉన్న స్టాక్‌కు సంబంధించిన స్థలాలను వెంటనే విడుదల చేయాలని, అన్‌లోడింగ్ పనులకు తగిన సంఖ్యలో హమాలీలను అందుబాటులో ఉంచాలని సూచించారు. నాణ్యత పరిశీలనలో అన్ని కేంద్రాల్లో ఒకే విధమైన ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. రోజుకు 50 సీఎంఆర్ లాట్ల డెలివరీ లక్ష్యాన్ని సాధించేందుకు కామారెడ్డి డివిజన్‌లో అదనంగా



నలుగురు టెక్నికల్ అసిస్టెంట్లను నియమించాలని సూచించారు. రైస్ మిల్లర్లు సీఎంఆర్ డెలివరీలను వేగవంతం చేసి ప్రభుత్వ లక్ష్యాల సాధనకు సహకరించాలని కోరారు.అనంతరం సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సీజీడీ) ప్రాజెక్టు అమలుపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్‌జీ), కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ (సీఎన్‌జీ) మౌలిక సదుపాయాల అభివృద్ధికిమహారాష్ట్ర నేచురల్ గ్యాస్ లిమిటెడ్ (ఎంఎన్‌జీఎల్)కు అన్ని శాఖలు పూర్తి సహకారం అందించాలని ఆదేశించారు.పైప్‌లైన్ పనులకు అవసరమైన అన్ని అనుమతులను 24 గంటల్లోపు జారీ చేయాలని, రోడ్లు, భూగర్భ యుటిలిటీలకు సంబంధించిన డిజిటలైజ్డ్ మ్యాపులను అందుబాటులో ఉంచాలని సూచించారు. తవ్వకాలు చేపట్టే ముందు 'కాల్ బిఫోర్ యూ డిగ్ (అఃజఆ)' యాప్‌ను తప్పనిసరిగా వినియోగించాలని ఆదేశించారు. జిల్లా పౌర సరఫరాల అధికారిని నోడల్ అధికారిగా నియమిస్తూ, ప్రాజెక్టు పురోగతిని నిరంతరం పర్యవేక్షించి ప్రతి నెల నివేదిక సమర్పించాలని సూచించారు.జిల్లాలో సీఎంఆర్ నిల్వలను సకాలంలో తరలించడం, పరిశుభ్రమైన, పర్యావరణహితమైన మరియు ఆర్థికంగా ప్రయోజనకరమైన సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ మౌలిక సదుపాయాలను వేగంగా అభివృద్ధి చేయడంలో సంబంధిత శాఖలన్నీ పరస్పర సమన్వయంతో మిషన్ మోడ్‌లో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# పలు శుభకార్యక్రమాల్లో పాల్గొన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి

**కామారెడ్డి ప్రతినిధి జులై3 (జనంసాక్షి)**
కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పరనిక ప్యాలెస్ హాల్లో పాత బాన్సువాడ వాస్తవ్యులు శ్రీమతి ప్రతిమ – శ్రీ నరేష్ రెడ్డి గార్ల కుమార్తె సోహణ రెడ్డి వివాహ నిచ్చితార్థ వేడుకకు హాజరై కాబోయే వధూ – వరులు సోహణ రెడ్డి – రుత్విక్ రెడ్డిలను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి గారు,మాజీ డీసీసీబీ చైర్మన్ శ్రీ పోచారం భాస్కర్ రెడ్డి – శ్రీమతి సోని .



# గ్రామీణాభివృద్ధికి సహకార సంఘాలు, ఎఫ్‌పీఓలు కీలకం

## జిల్లా సహకార అధికారి రామ్మోహన్

**సదాశివనగర్, జూలై23 (జనంసాక్షి)**
గ్రామీణాభివృద్ధిలో సహకార సంఘాలు, ఎఫ్ పీ ఓ లు కీలకమని జిల్లా సహకార అధికారి రామ్మోహన్ అన్నారు. భారత ప్రభుత్వం ఆదేశాల మేరకు జూన్ 29 నుంచి జూలై 6 వరకు నిర్వహిస్తున్న జాతీయ సహకార వారోత్సవాల సందర్భంగా శుక్రవారం సదాశివనగర్ మండలంలోని ఉత్తునూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతు వేదికలో రైతుల అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామీణాభివృద్ధిలో సహకార సంఘాల పాత్ర, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఈఖూలు), సహకార మార్కెటింగ్ ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలపై జిల్లా సహకార అధికారి రామ్మోహన్ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు ఎఫ్‌పీఓలలో సభ్యత్వం తీసుకోవడం ద్వారా ఆర్థికంగా మరింత బలోపేతం అవుతారని తెలిపారు. ఒక ఎఫ్‌పీఓలో కనీసం 500 నుంచి 2,000 మంది రైతులు సభ్యులుగా చేరి వాటా మూలధనం సమకూర్చినట్లయితే, రైతులు సమకూర్చిన వాటా మొత్తానికి సమానంగా కేంద్ర ప్రభుత్వం నిధులు అందిస్తుందని వివరించారు. ఈ నిధులను వినియోగించి రైతులకు ఉపయోగపడే వ్యాపారాలు చేపట్టి, వ్యవసాయ ఉత్పత్తులకు విలువ పెంచడంతో పాటు రైతుల ఆదాయాన్ని పెంచే విధంగా సహకార సంఘాలు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, సొసైటీ చైర్మన్ ప్రభాకర్ రావు, మానిటరింగ్ ఆఫీసర్ సురేష్, ఏఈఓ ప్రణీత, ఉప సర్పంచ్ రాజయ్య, సీఈవో నయీమ్, సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.







భీంగల్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో

# ఫాస్ట్ ఫుడ్ స్వీట్ షాపులపై మున్సిపల్ అధికారులు దాడులు

**భీంగల్ (జనంసాక్షి):**
జిల్లా కలెక్టర్ , చైర్ పర్సన్ ఆదేశాల మేరకు వర్షాకాలం దృశ్య భీంగల్ పట్టణంలోని హోటల్స్, స్వీట్ హోమ్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు మరియు ఇతర తినుబండారాలను అమ్మే వారికి ఈరోజు వర్షాకాలంలో తీసుకోవలసినటువంటి జాగ్రత్తల గురించి తెలియజేస్తూ నోటీసులను జారీ చేయడం జరిగిందని కమిషనర్ గజానంద్ తెలిపా?రు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ గజానంద్ మాట్లాడుతూ....వర్షాకాలం దృశ్య హోటల్స్, స్వీట్ హోం, బేకరీలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు మరియు ఇతర తినుబండారాలను అమ్మే షాపుల యజమానులు పరిశుభ్రమైన, స్వచ్ఛమైన,నాణ్యమైన ఆహారమును, త్రాగు నీటిని వినియోగదారులకు అందించాలని, ఆహార పదార్థాల పైన ఈగలు ఇతర క్రిమి కీటకాలు వాలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో కుళ్ళిన మాంసం ఫ్రిజ్లో ఉంచకూడదని పరిశుభ్రత పైన ప్రత్యేక జాగ్రత్త వహించాలని తెలియజేశారు. దుకాణాల నుంచి వెలువడే చెత్తను, చికెన్ మటన్ సెంటర్ల నుండి విలువడే చెత్తను చెరువుల దగ్గర, ప్రధాన రహదారుల దగ్గర వేయకుండా మున్సిపల్ వాహనాలకు మాత్రమే అందించాలని లేనిపక్షంలో తెలంగాణ పురపాలక చట్టం ప్రకారం జరిమానా విధించడంతో పాటు చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు ః. రాజేశ్వర్, ఓ. రాజేశ్వర్ మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.



# అంజన్న సేవలో జిల్లా ఎస్పీ అశోక్

**మల్యాల జూలై 3 (జనం సాక్షి)**
తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయస్వామిని శుక్రవారం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అధికారులు అర్చకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.ఆలయ స్థానాచారి కపిందర్ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు.ఆలయ ఈవో అంజన రెడ్డి ఎస్పీకి శేష వస్త్రాలను అందజేసి సత్కరించారు.ఈ కార్యక్రమంలో సీఐ మదాస్ రాజకుమార్ ఎస్సై సందీప్,ఏఎస్ఐ శ్రీనివాస్,సుపేరెండేంట్ సునీల్, చంద్రశేఖర్ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.





# పోచమ్మ అమ్మవారి కి పట్టు వస్త్రాలు సమర్పించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు మహమ్మద్ ఇలియాస్

**కామారెడ్డి ప్రతినిధి జులై 3 (జనంసాక్షి )**
దోమకొండ మండలం గొట్టిముక్కుల గ్రామం లో శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన, మరియు కళ్యాణ మహోత్సవం, బోనాల వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు మహమ్మద్ ఇలియాస్ పాలొగొన్నారు.అనంతరం అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా మహమ్మద్ ఇలియాస్ మాట్లాడుతూ,తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీక అని అన్నారు. గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు గ్రామాల్లో ఐక్యత, సామరస్యాన్ని మరింత



బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో అయన వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆశ బి బోయిన శ్రీనివాస్ , అనంత్ రెడ్డి, సంజీవ్ , శ్రీకాంత్, సంతోష్ రెడ్డి, నరేందర్ రెడ్డి, బల్యాల సుదర్శన్, ఐరేని సందీప్, వెంకటేష్, తుడుం ప్రదీప్, జీవన్, శంకర్, లింగారెడ్డి, లక్కపతిని గంగాధర్, భరత్ టింకు, డేవిడ్, విలియం, సోహెల్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ఫారాలకు ఫొటో తప్పనిసరి.. లేకుంటే ఆన్‌లైన్ అప్‌లోడ్ సాధ్యం కాదు

**సిరికొండ, జూలై 3 (జనం సాక్షి):**



బీఎల్వోలు పంపిణీ చేసిన ఎస్ఐఆర్ ఫారాల్లో ఓటర్లు తమ వ్యక్తిగత వివరాలతో పాటు కచ్చితంగా పాస్‌పోర్ట్ సైజు ఫొటోను అతికించాలని తహశీల్దార్ ఆర్. రవీందర్ రావు సూచించారు. ఫొటో లేకుండా సమర్పించిన ఫారాల వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడం సాధ్యం కాదని ఆయన స్పష్టం చేశారు.శుక్రవారం తాళ్ల రామడుగు గ్రామంలో ఆయన క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించి, ఒక కుటుంబానికి చెందిన ఓటరు వివరాలను స్వయంగా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయించారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ ఫారాల నింపే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రతి ఓటరు తమ వివరాలను పూర్తిగా, స్పష్టంగా నమోదు చేసి, పాస్‌పోర్ట్ సైజు ఫొటోను జతచేసి వెంటనే సంబంధిత బీఎల్వోలకు అందజేయాలని తహశీల్దార్ ఆర్. రవీందర్ రావు సూచించారు. దీంతో ఓటరు వివరాల నమోదు ప్రక్రియ వేగంగా, సులభంగా పూర్తవుతుందని తెలిపారు.

కడసారి తండ్రిని చూడాలన్న కొడుకు ఆవేదనకు

# చలించిన ఎమ్మెల్యే

### రూ.50 వేల సాయంతో మృతదేహం తరలింపు

**సదాశివనగర్, జూలై3 (జనంసాక్షి)**
సదాశివనగర్ మండల కేంద్రానికి చెందిన దళిత కుటుంబం ఆపదలో ఉండగా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ మానవత్వం చాటుకున్నారు. మండల కేంద్రానికి చెందిన పలాటి పెద్ద రాజయ్య ఉపాధి కోసం మధ్యప్రదేశ్‌కు వెళ్లి అనారోగ్యంతో మృతి చెందారు.
ఈ విషయం తెలుసుకున్న ఆయన కుమారుడు పలాటి స్వామి, "కడసారి మా నాన్నను చూసి అంత్యక్రియలు చేయాలి" అంటూ కన్నీరుమున్నీరుగా విలపించాడు. కుటుంబ ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉండటంతో మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకురావడం సాధ్యం కాక పెద్దలను ఆశ్రయించాడు.వెంటనే స్థానిక కాంగ్రెస్ నాయకులు ఈ విషయాన్ని ఎమ్మెల్యే మదన్ మోహన్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి మధ్యప్రదేశ్ నుంచి మృతదేహాన్ని తరలించేందుకు అంబులెన్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అంబులెన్స్‌కు అయిన రూ.50 వేల ఖర్చును స్వయంగా భరించి కుటుంబానికి అండగా నిలిచారు. దీంతో పలాటి పెద్ద రాజయ్య మృతదేహం సదాశివనగర్‌కు చేరగా కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. ఎమ్మెల్యే చేసిన సహాయానికి పలాటి రాజయ్య కుటుంబ సభ్యులు భావోద్వేగానికి గురై చేతులెత్తి కృతజ్ఞతలు తెలిపారు. "ఆపదలో మా కుటుంబానికి దేవుడిలా అండగా నిలిచారు" అంటూ ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, నియోజకవర్గంలో ఎక్కడ నిరుపేద కుటుంబం ఆపదలో ఉన్నా ఒక్క సమాచారం అందితే కుటుంబ సభ్యుడిలా స్పందించి అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ సేవాభావానికి ఇదే నిదర్శనమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గాదారి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మద్దెల బాగయ్య, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వడ్ల రాజేందర్, గ్రామ అధ్యక్షుడు జగ్గ బాలరాజ్, ఉపసర్పంచ్ ప్రవీణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్. సురేష్, వార్డు సభ్యుడు చిందం రాజయ్య, గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొమ్ము సాయిలు,



డాక్టర్ గణేష్, పెసరు సాయిలు, వెల్డింగ్ సుధాకర్ రెడ్డి, కోతి దేవారెడ్డి, కోతి లింబారెడ్డి, నారెడ్డి విఠల్, అర్జున్, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బంధంపల్లి చెరువును మినీ ట్యాంక్‌బండ్ తరహాలో అభివృద్ధి చేయాలి

## అమృత్ 2.0 పథకం కింద రూ.2.50 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి:కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి,జూలై 02(జనంసాక్షి) :** అమృత్ 2.0 పథకం కింద పెద్దపల్లి పట్టణంలోని బంధంపల్లి చెరువును మినీ ట్యాంక్‌బండ్ తరహాలో అభివృద్ధి చేస్తూ, జిల్లా ప్రజలకు ఆహ్లాదాన్ని పంచే విహార కేంద్రంగా తీర్చిదిద్దాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం పెద్దపల్లి మున్సిపాలిటీ 1వ వార్డులోని బంధంపల్లి చెరువు వద్ద కొనసాగుతున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించారు.ఈ సందర్భంగా పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని, చేపడుతున్న పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూడాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అమృత్ 2.0 పథకం కింద రూ.2.50 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. చెరువు పరిసరాలను ప్రజలు సేదతీరే విధంగా అందంగా తీర్చిదిద్దడంతో పాటు, మినీ ట్యాంక్‌బండ్ తరహాలో అభివృద్ధి చేసి జిల్లాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచేలా చర్యలు చేపట్టాలని సూచించారు.శాంతినగర్ వైపు నుంచి సందర్శకులు సులభంగా చేరుకునేలా అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, అవసరమైతే అదనపు నిధులు సమీకరించి మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఆహ్లాదాన్ని పంచే విధంగా పార్కులు, నడక మార్గాలు, విశ్రాంతి సదుపాయాలు తదితర మౌలిక వసతులను సమకూర్చాలని సూచించారు.పనుల అమలులో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలకు దీర్ఘకాలం ఉపయోగపడే విధంగా అభివృద్ధి పనులు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ పరిశీలనలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, నూగిళ్ల మల్లయ్య,రెవెన్యూ డివిజనల్ అధికారి బి.గంగయ్య,మున్సిపల్ కమిషనర్ వెంకటేష్,1 వ వార్డు కౌన్సిలర్ శైలజ సుధాకర్,సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల భవితతో ప్రభుత్వం చెలగాటం

### - బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష

### - జీవో 17ను రద్దు చేయాలని బీఆర్ఎస్ ధర్నా..పోలీసుల అరెస్టు

**పెద్దపల్లి,జూలై 03(జనంసాక్షి) :**
తెలంగాణలోని గురుకుల విద్యా సంస్థల్లో చదువుతున్న లక్షలాది మంది విద్యార్థుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అత్యంత దయనీయమని,ఇది ముమ్మాటికి ప్రభుత్వ వైఫల్యమేనని బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష ధ్వజమెత్తారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ నాయకులు జీవో 17ను రద్దు చేయాలని రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమై 20 రోజులు గడిచినా,నేటికీ విద్యార్థులకు కనీసం దుస్తులు,నోట్ బుక్కులు అందకపోవడం దురదృష్టకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 17వల్ల తెలంగాణలోని చిన్న కాంట్రాక్టర్లు,చేనేత కార్మికుల పొట్టకొడుతున్నారని,ఈ విధానం వల్ల రాష్ట్ర సంపద ఇతర రాష్ట్రాలకు తరలిపోతోందని విమర్శించారు.చేనేత కార్మికులకు దక్కాల్సిన కాంట్రాక్టులను గుజరాత్ కంపెనీలకు కట్టబెట్టడం వెనుక పెద్ద కుంభకోణం ఉందని ఆమె ఆరోపించారు.గురుకులాల్లోని అవినీతిపై పోరాడుతున్న ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ భద్రతను రాజకీయ కక్షతో తొలగించడం దారుణమని, హైకోర్టు ఆదేశాలను సైతం ప్రభుత్వం బేఖాతరు చేస్తోందని మండిపడ్డారు.విద్యార్థులకు అందజేసే ట్రంక్ పెట్టల కాంట్రాక్టును,డ్రగ్స్ కేసుల్లో నిందితుడైన వ్యక్తికి అప్పగించడం ద్వారా ప్రభుత్వ ఉద్దేశాలు ఏంటో అర్థమవుతోందని ఆమె ప్రశ్నించారు.ఇది విద్యార్థుల ఆరోగ్యం మరియు భద్రతతో చెలగాటం ఆడటమేనని హెచ్చరించారు.వెంటనే ప్రభుత్వం జీవో 17ను రద్దు చేసి,స్థానిక కాంట్రాక్టర్లకు,చేనేత కార్మికులకు న్యాయం చేయాలని,విద్యార్థులకు కావాల్సిన వసతులను తక్షణమే కల్పించాలని దాసరి ఉష డిమాండ్ చేశారు.నిరసన వ్యక్తం చేస్తున్న దాసరి ఉషా తో పాటు పార్టీ శ్రేణులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు.ఈ నిరసన కార్యక్రమంలో బీరం రవి,బండ నిఖిల్,రాహుల్,అజీమ్,కన్నం శ్రావణ్,శంకర్,మహేష్ తోపాటు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# భూపతిపూర్‌లో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం

**సుల్తానాబాద్,జూలై 03(జనంసాక్షి) :**
మండలం లోని భూపతిపూర్ గ్రామంలో నూతన సీసీ రోడ్డు రైస్ మిల్లు,నుండి దేవాలయం దారిలో 10 లక్షలతో నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ పోచంపల్లి చిన్నయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభించారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా చేపట్టిన పనులు గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలను అందించనున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ పోచంపల్లి,చిన్నయ్య మాట్లాడుతూ, గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి గ్రామ పంచాయతీ కృషి చేస్తోందని తెలిపారు. గ్రామ ప్రజల సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పి.రాజమల్లయ్య, శ్రీనివాస్,పోచమల్లు, నారాయణ,స్వామి, అంజయ్య,పి.రాజు, పి.ప్రశాంత్, శంకరయ్య, ఐలయ్య, రాజు, తిరుపతి, రమ, కె. రమేష్, కె. లచ్చయ్య తదితరులు పాల్గొనగా,గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, అభివృద్ధి కార్యక్రమాలకు తమ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

# పాఠశాలను సందర్శించిన సర్పంచ్ రమాదేవి

**ఎలిగేడు,జూలై 03(జనంసాక్షి) :**
మండల పరిధిలో ఉన్న ర్యాకల్‌దేవ్‌పల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను గ్రామ సర్పంచ్ రమాదేవి సంపత్ సందర్శించి,పాఠశాల పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా సర్పంచ్ రమాదేవి మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం విద్యార్థులకు పెట్టాలని తెలిపారు.గైడ్లైన్స్ ప్రకారము ఎగ్గు తప్పని సరిగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమములో సర్పంచ్ రమాదేవి, ఉపాధ్యాయులు,విద్యార్థులు,తదితరులు ఉన్నారు.





# కల్యాణలక్ష్మి,షాదీముబారక్ చెక్కుల అందజేత

**కోనరావుపేట(జనంసాక్షి):**
రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం రామన్నపేటలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య మండల అధ్యక్షుడు మానుక సత్యం ఆధ్వర్యంలో 13 మంది లబ్ధిదారులకు రూ.13 లక్షల 1 వెయ్యి 116/- విలువగల కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వరలక్ష్మి, సర్పంచ్ కంది లక్ష్మి రాజశేఖర్ , ఉపసర్పంచ్ రాంరెడ్డి, ఆత్మ కమిటీ మెంబర్ పండుగ లావణ్య, సింగిల్ విండో డైరెక్టర్ నాగిరెడ్డి, జిపిఓ గంగాధర్, పంచాయతీ కార్యదర్శి సూచిత మాజీ సర్పంచ్ దేవరాజు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాతృ మరణాల నివారణకు వైద్యశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### - మెటర్నల్ డెత్ పై వైద్యశాఖ అధికారులతో సమీక్షా సమావేశంలో కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి,జూలై 03(జనంసాక్షి) :**
జిల్లాలో మాతృ మరణాలుసంభవించకుండా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, గర్భిణీలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో 2025-26 సంవత్సరానికి సంబంధించి మాతృ మరణాల సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ గత సంవత్సరంలో జరిగిన మాతృ మరణాల వంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. మాతృ మరణాల సంఖ్య సున్నాగా ఉండేలా క్షేత్రస్థాయిలో పకడ్బందీ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గర్భిణీ స్త్రీలకు ప్రతి నెలా క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, గర్భిణీల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, హై-రిస్క్ కేసులను ముందుగానే గుర్తించి తగిన వైద్య సేవలు అందించాలని తెలిపారు.గర్భిణీలు వైద్యం కోసం ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లకుండా, ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే మెరుగైన వైద్య సేవలు పొందేలా వైద్యశాఖ సిబ్బంది ఆ చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో అందుబాటులో ఉన్న వసతులు, సేవలపై అవగాహన కల్పించాలని సూచించారు. వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి, గర్భిణీలకు అవసరమైన వైద్య సహాయాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. పవిత్ర, డీసీహెచ్ఎస్ శ్రీధర్, ఇతర వైద్య అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# రాజకీయాల్లో ముదిరాజులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలి

### - ప్రగతి మత్స్య కార్మిక సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఉస్తేం శ్రీనివాస్ ముదిరాజ్

### - ప్రగతి మత్స్య కార్మిక సేవా సమితి నూతన కార్యవర్గం



**పెద్దపల్లి,జూలై 03 (జనంసాక్షి) :** రాజకీయాల్లో ముదిరాజ్ సామాజిక వర్గానికి తగిన ప్రాధాన్యత దక్కడం లేదని,జనాభా ప్రాతిపదికన గుర్తింపు లభించకపోతే కచ్చితంగా తమ గళాన్ని వినిపిస్తామని,అవసరమైతే ప్రతిఘటిస్తామని ప్రగతి మత్స్య కార్మిక సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఉస్తేం శ్రీనివాస్ ముదిరాజ్ హెచ్చరించారు.శుక్రవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన ప్రగతి మత్స్య కార్మిక సేవా సమితిని మరింత బలోపేతం చేసేందుకు నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు.జిల్లా ఉపాధ్యక్షులుగా కలవేన రవి ముదిరాజ్, జిల్లా మీడియా ఇంచార్జిగా కారుపాకల రాజేందర్ ముదిరాజ్,హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జిగా జోడు సంపత్ ముదిరాజ్‌లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.నూతన కార్యవర్గ సభ్యులు మత్స్యకారుల అభివృద్ధికి,వారి సమస్యల పరిష్కారానికి నిబద్ధతతో పనిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు.అనంతరం రాజకీయ పరిస్థితులపై శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ముదిరాజులకు అన్యాయం చేసిందని, అందుకే మార్పును ఆకాంక్షించి కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చామని గుర్తు చేశారు.అయితే నేటి ప్రభుత్వంలో కూడా ముదిరాజులకు తగిన ప్రాధాన్యత లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.నామినేటెడ్ పోస్టులు,రాజకీయ పదవులు మరియు టికెట్ల కేటాయింపులో కనీస గుర్తింపు కూడా దక్కడం లేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు.ముదిరాజుల ప్రయోజనాల పట్ల,వారి అభివృద్ధి పట్ల ప్రభుత్వం ఇదే తరహాలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే,గత ప్రభుత్వానికి ఎదురైన పరాభవమే ఈ ప్రభుత్వం విషయంలోనూ పునరావృతమవుతుందని ఆయన ఘాటుగా హెచ్చరించారు.ఇప్పటికైనా ప్రభుత్వం ముదిరాజుల జనాభా ప్రాతిపదికను గుర్తించి,వారికి తగిన రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో క్రమశిక్షణ కమిటీ చైర్మన్ కారుపకాల రమేష్,సుగ్లాంపల్లి మాజీ సర్పంచ్ పసేడ్ల రవీందర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగులో రైతు ప్రభాకర్ రెడ్డికి అధిక దిగుబడి

సుల్తానాబాద్,జూలై 03(జనంసాక్షి) : మండలం లోని,రేగడి మద్దికుంట గ్రామ రైతు గోపిడి ప్రభాకర్ రెడ్డి ఆయిల్ పామ్ సాగుతో అద్భుత ఫలితాలు సాధించారు. జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ తోటను పరిశీలించి, రైతును సన్మానించారు. వరి సాగుకు భిన్నంగా ఆయిల్ పామ్ వైపు మళ్ళిన రైతు ప్రభాకర్ రెడ్డి, అంతర పంటలతో అదనపు ఆదాయం పొందారు. ప్రభుత్వం అందించిన ప్రోత్సాహకాలతో, ఇప్పుడు దిగుబడి దశకు చేరుకుంది. చీడపీడల బెడద లేని ఈ పంట, అడవి జంతువుల నుండి కూడా సురక్షితమని రైతు పేర్కొన్నారు.



**ప్రభాకర్ రెడ్డి,పెద్దపల్లిలో ఆదర్శంగా నిలిచిన రైతు :**

సుల్తానాబాద్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన గోపిడి ప్రభాకర్ రెడ్డి తన వ్యవసాయ పద్ధతుల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. గతంలో తన ఆరు ఎకరాల భూమిలో వరి సాగు చేసే ప్రభాకర్ రెడ్డికి, పెట్టుబడులు పోను ఏడాదికి దాదాపు 3 లక్షల రూపాయల ఆదాయం వచ్చేది. అయితే, 2022లో తెలంగాణ ప్రభుత్వం ఉద్యాన శాఖ ద్వారా చేపట్టిన ఆయిల్ పామ్ సాగు ప్రోత్సాహకాలను అందిపుచ్చుకోవాలని ప్రభాకర్ రెడ్డి నిర్ణయించుకున్నారు. ఫలితంగా, 2022 సెప్టెంబర్ 9న ప్రభుత్వం అందించిన సబ్సిడీతో ఆరు ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలను నాటారు. అంతర పంటలతో అదనపు లాభాలు. ఆయిల్ పామ్ మొక్కలు నాటిన తర్వాత, మొదటి సంవత్సరంలో అంతర పంటగా అరటిని, రెండవ సంవత్సరంలో కూరగాయలను సాగు చేశారు. దీనివల్ల ఉద్యాన శాఖ ప్రోత్సాహంతో పాటు, ఈ అంతర పంటల ద్వారా అదనపు ఆదాయం లభించింది. మొక్కల పెరుగుదల, ఎరువుల యాజమాన్యం,నీటి నిర్వహణపై వ్యవసాయ అధికారుల సలహాలను పాటిస్తూ, తోటను క్రమపద్ధతిలో సాగు చేశారు.

అంచనాలకు మించిన దిగుబడి

**- ప్రస్తుతం ఆయిల్ పామ్ గెలలు కోతకు సిద్ధమయ్యాయి**

మొదటి కోతలోనే ఆరు టన్నుల వరకు దిగుబడి వస్తుందని రైతు అంచనా వేస్తున్నారు. మార్కెట్ ధర ప్రకారం టన్నుకు 23,780 రూపాయల చొప్పున ఆదాయం అందుతుందని, అన్ని ఖర్చులు పోను సుమారు 1.5 లక్షల రూపాయల నికర లాభం వస్తుందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఆయిల్ పామ్ సాగులో ప్రతి నెలా ఆదాయం వచ్చే అవకాశం ఉండటం విశేషం. చీడపీడల బెడద లేని పంట. వరిగడ్డి వంటి సాంప్రదాయ పంటలతో పోలిస్తే, ఆయిల్ పామ్ సాగు చాలా సులభమని ప్రభాకర్ రెడ్డి తోటి రైతులకు సూచిస్తున్నారు. ముఖ్యంగా పంటకు చీడపీడల బెడద చాలా తక్కువని, అడవి పందులు లేదా కోతుల వంటి జంతువుల వల్ల నష్టం జరిగే అవకాశం లేదని ఆయన తెలిపారు. దీంతో రైతులు భయం లేకుండా ఈ పంటను సాగు చేసుకోవచ్చని ఆయన భరోసా



ఇచ్చారు. అధికారుల ప్రశంసలుఈ తోటను సందర్శించిన జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్, రైతు ప్రభాకర్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. మొక్కల నిర్వహణ నీటి యాజమాన్యం విషయంలో ఆయన తీసుకున్న జాగ్రత్తలను అధికారులు ప్రశంసించారు. ఆయిల్ పామ్ సాగులో మిగతా రైతులు కూడా ప్రభాకర్ రెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అల్లిపూర్ సర్పంచ్ కోదాటిసాయి కిరణ్, పెద్దపల్లి ఉద్యాన అధికారి సుంకే మహేష్, ఉద్యాన విస్తరణ అధికారి బి. మహేష్, వ్యవసాయ విస్తరణ అధికారి రవి తేజ,ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# విదేశీ ఉద్యోగాల కోసం జూలై 20 వరకు దరఖాస్తులు ఆహ్వానం - కలెక్టర్ కోయ శ్రీహర్ష

**- జర్మనీ, ఒమాన్, ఖతార్, ఇజ్రాయెల్, దుబాయ్ సహా పలు దేశాల్లో ఉద్యోగ అవకాశాలు**

**- 18 నుండి 40 సంవత్సరాల మధ్య వయస్సు గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి**



**పెద్దపల్లి,జూలై 03(జనంసాక్షి) :** తెలంగాణ ఓవర్సీస్ మానవవర్ కంపెనీ ద్వారా విదేశాల్లో ఉపాధి అవకాశాల కోసం అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ దేశాల్లో అందుబాటు లో ఉన్న ఉద్యోగాలకు అర్హులైన అభ్యర్థులు 2026 జూలై 20వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. జర్మనీ లో ట్రాన్స్‌మిషన్ లైన్ టెక్నీషియన్/ ఎలక్ట్రీషియన్, రిజిస్టర్డ్ నర్సులు, నాన్–హెల్త్ ఆస్బిల్డుంగ్, ఫిజియోథెరపిస్టులు, కమర్షియల్ వెహికల్ టెక్నీషియన్. ఒమాన్ లో ఎంబ్రాయిడరీ టైలర్, అగ్రికల్చర్ ఒ లాండ్రీ వర్కర్లు, ఇండస్ట్రియల్ నర్సులు. ఖతార్ లో హోమ్ కేర్ నర్సులు, సివిల్ ఇంజినీర్లు, సివిల్ సూపర్వైజర్లు, కాస్టింగ్ ఆఫీసర్లు. ఇజ్రాయెల్: హోమ్ బేస్డ్ కేర్ గివర్స్, దుబాయ్ లో బైక్, టాక్సీ డ్రైవర్లు, స్టీల్ ఫిక్సర్, ఆర్‌సీసీ వర్కర్, టైల్ మేసన్, షట్టరింగ్ కార్పెంటర్, సివిల్ ఫోర్‌మన్, సివిల్ సైట్ ఇంజినీర్, హెల్పర్. జపాన్ లో హోమ్ కేర్ నర్సులు,కెనడా లో హోమ్ కేర్ నర్సులు,సౌదీ అరేబియా లో టెక్నీషియన్లు,రష్యా లో టెక్స్‌టైల్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ఏసీ టెక్నీషియన్, ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, వెల్డర్. గ్రీస్ లో హౌస్ కీపింగ్, వెయిటర్లు, రిసెప్షనిస్టులు, పెయింటర్లు, టైల్ మేసన్లు. మారిషస్ లో హౌస్ కీపింగ్, క్యాషియర్, షెల్ఫ్ వర్కర్లు ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని,ఈ ఉద్యోగాలకు 18 నుండి 40 సంవత్సరాల మధ్య వయస్సు గల అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు 2026 జూలై 20వ తేదీలోపు సమీకృత కలెక్టరేట్ లోని జిల్లా ఉపాధి కార్యాలయం, రూమ్ 233, పెద్దపల్లిలో సంప్రదించాలని, మరిన్ని వివరాలకు డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ టామ్కామ్.తెలంగాణ.గౌ ఇన్ వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చని, ఇతర వివరాలకు 7382452944 నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు. విదేశాల్లో ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని యువత తమ భవిష్యత్తును మెరుగుపరచుకోవాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# జిల్లాలోని ఎఫ్.సి. ఐ గోదాములో ఉన్న రేక్ మూమెంట్ ను పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి: కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**- సీఎంఆర్ లో రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి,జూలై 03 (జనంసాక్షి) :** జిల్లాలోని ఎఫ్.సి. ఐ గోదాములో ఉన్న రేక్ మూమెంట్ పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో సీఎంఆర్ రైస్ డెలివరీ,అంశాలపై లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి ఎఫ్.సి.ఐ, సివిల్ సప్లై అధికారులు మరియు రైస్ మిల్లర్ లతో సమీక్ష నిర్వహించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలో సీఎంఆర్ రైస్ డెలివరీ ప్రక్రియను పర్యవేక్షించడంతో పాటు, రైస్ మిల్లర్లు, ఎదుర్కొంటున్న సమస్యలపై పెద్దపల్లి జిల్లాలోని ఎఫ్.సి. ఐ గోదాములో ఉన్న రేక్ మూమెంట్ పెంచేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సీఎంఆర్ రైస్ డెలివరీలో ఎలాంటి ఆలస్యం జరగకూడదని, ఎఫ్.సి.ఐ వారు సమన్వయంతో వ్యవహరించి బియ్యం సేకరణను వేగవంతం చేయాలని మరియు జిల్లాకు సంబంధించి వ్యాగన్ మూమెంట్ విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. సీఎంఆర్ రైస్ డెలివరీలో ఎటువంటి జాప్యం జరగకూడదని, లక్ష్యం మేరకు బియ్యాన్ని సకాలంలో అందజేయాలని రైస్ మిల్లర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో డి.సి.ఎస్.ఓ.శ్రీనాథ్, డి.ఎం.శ్రీకాంత్, సివిల్ సప్లై కార్పొరేషన్ డి.ఎం రవి కుమార్, రైస్ మిల్లర్లు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాతృ మరణాల నివారణకు వైద్యశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**- మెటర్నల్ డెత్ పై వైద్యశాఖ అధికారులతో సమీక్షా సమావేశంలో కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి,జూలై 03(జనంసాక్షి) :** జిల్లాలో మాతృ మరణాలుసంభవించకుండా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, గర్భిణీలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో 2025-26 సంవత్సరానికి సంబంధించి మాతృ మరణాల సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ గత సంవత్సరంలో జరిగిన మాతృ మరణాల వంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. మాతృ మరణాల సంఖ్య సున్నాగా ఉండేలా క్షేత్రస్థాయిలో పకడ్బందీ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గర్భిణీ స్త్రీలకు ప్రతి నెలా క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, గర్భిణీల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, హై-రిస్క్ కేసులను ముందుగానే గుర్తించి తగిన వైద్య సేవలు అందించాలని తెలిపారు. గర్భిణీలు వైద్యం కోసం ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లకుండా, ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే మెరుగైన వైద్య సేవలు పొందేలా వైద్యశాఖ సిబ్బంది ఆ చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో అందుబాటులో ఉన్న వసతులు, సేవలపై అవగాహన కల్పించాలని సూచించారు. వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి, గర్భిణీలకు అవసరమైన వైద్య సహాయాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. పవిత్ర, డీసీహెచ్ఎస్ శ్రీధర్, ఇతర వైద్య అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ రికార్డులు అప్పగించకపోవడం, విధుల్లో తీవ్ర నిర్లక్ష్యం

**- పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్ - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**- పందిల్ల, కాపులపల్లి గ్రామపంచాయతీల రికార్డులు అప్పగించడంలో నిర్లక్ష్యం**



**పెద్దపల్లి,జూలై 03 (జనంసాక్షి) :** పాలకుర్తి మండలం జయ్యారం గ్రామ పంచాయతీలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ఎస్.డి. అమ్జద్ పాషాను సస్పెండ్ చేస్తూ గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో శ్రీరాంపూర్ మండలం పందిల్ల గ్రామపంచాయతీ, పెద్దపల్లి మండలం కాపులపల్లి గ్రామపంచాయతీలలో విధులు నిర్వహించిన సమయంలో సంబంధిత గ్రామపంచాయతీల రికార్డులను ఇప్పటివరకు అప్పగించకపోవడంతో పాటు విధుల నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించినట్లు మండల పంచాయతీ అధికారులు నివేదించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ విషయమై పలుమార్లు ఆదేశాలు జారీ చేయడంతో పాటు ఫోన్ ద్వారా మూడు రోజుల గడువు ఇచ్చి పందిల్ల, కాపులపల్లి గ్రామపంచాయతీల పూర్తి రికార్డులను అప్పగించాలని ఆదేశించినప్పటికీ, సంబంధిత పంచాయతీ కార్యదర్శి స్పందించలేదని, ఎలాంటి వివరణ కూడా సమర్పించలేదని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ రికార్డులను అప్పగించకపోవడం, ఉన్నతాధికారుల ఆదేశాలను పాటించకపోవడం, విధుల నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించడం వంటి అంశాలపై శాఖాపరమైన చర్యలు ప్రారంభించినట్లు కలెక్టర్ వెల్లడించారు. అందుబాటులో ఉన్న నివేదికలు, సాక్ష్యాధారాల పరిశీలన అనంతరం ఎస్.డి. అమ్జద్ పాషాను తక్షణ ప్రభావంతో సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. శాఖాపరమైన విచారణ పూర్తయ్యే వరకు సస్పెన్షన్ అమల్లో ఉంటుందని పేర్కొన్నారు. సస్పెన్షన్ కాలంలో సంబంధిత పంచాయతీ కార్యదర్శి ప్రధాన కార్యాలయంగా పాలకుర్తి మండలం జయ్యారం గ్రామపంచాయతీ నిర్ణయించినట్లు, జిల్లా పంచాయతీ అధికారి ముందస్తు అనుమతి లేకుండా ప్రధాన కార్యాలయాన్ని వీడరాదని, నిబంధనల ప్రకారం సబ్సిస్టెన్స్ అలవెన్స్ (జీవనభృతి) చెల్లించబడుతుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.